ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -342 పేజీలు - 8 వెల - 03/- సోమవారం 30 మార్చి 2026

# భవిష్యత్ టిడిపిదే

## - కార్యకర్తలకు న్యాయబద్ధ సంపాదన - ప్రతి ఎన్నికల్లోనూ మనమే గెలవాలి
## - పార్టీ ఆవిర్భావ సభలో అధినేత చంద్రబాబు నాయుడు







**అమరావతి,మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):** గతం, వర్తమానం, భవిష్యత్ టిడిపిదే అని ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ పుట్టుక నుంచి నేటి వరకు సిద్ధాంతాలు, విజయాలు, ప్రయాణం, అన్నీ సంచలనమే అని చెప్పారు. టిడిపి 44వ ఆవిర్భావ సభ ఆ పార్టీ కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయం ముందు ఉన్న పార్టీ జెండాను సిఎం ఎగురవేశారు. అనంతరం అక్కడ జరిగిన సభలో ఆయన మాట్లాడారు. విజయాలతో పాటు సంక్షోభాలు, సవాళ్లను కూడా టిడిపి చూసిం దన్నారు. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారని, ప్రాణాలు పోగొట్టుకున్నారని వివరించారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేష్ చేసిన యువగళం పాదయాత్రను అడ్డుకుంటే కార్యకర్తల అండతో అడుగు ముందుకేశాడని చెప్పారు. 2019-24 మధ్య కాలంలో తనను కూడా జైల్లో పెట్టారని మిగతా2లో...


# ఇక భూతల పోరు?

## దళాలను మోహరిస్తున్న అమెరికా
## చర్చలంటూనే ఇదేం పని ? : నిలదీసిన టెహ్రాన్
## ఇరాన్ దాడిలో కీలక నిఘా విమానాన్ని కోల్పోయిన అగ్రరాజ్యం



**వాషింగ్టన్,మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):** ఇరాన్‌పై భీకర భూతల దాడులకు అమెరికా రం గం సిద్ధం చేసుకొంటోంది. ఇందులో భాగంగా ఆదివారం అమెరికాకు చెందిన అత్యంత శక్తివంతమైన యుద్ధనౌక యుఎస్‌ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియాకు చేరింది. అయితే ఇది ఏ ప్రాంతంలో ఉందనేది వెల్లడికాలేదు. ఈ యుద్ధ నౌకలో 2,500 మంది వరకూ మెరైన్ సైనికులు ఉన్నారు. ఇ ప్పటికే ఇక్కడున్న సైన్యంతో కలిపితే ఇప్పుడు ఇక్కడ అమెరికా నావికాదళం బలం 3,500కు చేరుకుంది. ఇక్కడికి అమెరికా మెరైన్స్ చేరుకున్న విషయాన్ని యుఎస్ సెంట్రల్ కమాండ్ ఎక్స్ సోషల్ మీడియా ద్వారా ప్ర కటించింది. ఇక్కడికి చేరిన ట్రిపోలీ అధునాతన ఉభయచర దాడుల సామర్థ్యపు మిగతా2లో...

# ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ




2లో

# కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం

## : టీడీపీ శ్రేణులకు పవన్ కల్యాణ్



**అమరావతి,మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో మిగతా2లో...

# ఏ తల్లిదండ్రులు అనాధలుగా మిగిలిపోకూడదు

## ●పోషణ, పర్యవేక్షణ బిల్లు వారికి రక్షణ కవచం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
## ●బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ



**హైదరాబాద్,మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో ఏ తల్లిదండ్రులు అనాధలుగా మిగిలి పోకూడదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. "తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారి తనం, పర్యవేక్షణ బిల్లు-2026" కు రాష్ట్ర శాసనసభ ఆదివారం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారనీ, పిల్లలు మాత్రం రెక్కలొచ్చాక తల్లిదండ్రుల్ని పట్టించుకోవడం లేదని అన్నారు. జీవితపు చరమాంకంలో వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కవచంగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. "మనిషులు బంధాలు... అనుబంధాలను మర్చిపోయి చివరికి పేగు బంధాలను కూడా విస్మరించారు. భౌతిక సుఖాలు, ఆర్థిక ప్రయోజనాలు, సంపద కోసం పాకులాటల్లో మునిగిపోయారు. సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారు. ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావడం బాధాకరం. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సొసైటీ మిగతా2లో...



# సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా...?

**హైదరాబాద్,మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):** మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. నా బావమరిది, నా తమ్ముడిపై రేవంత్ ఆరోపణలు చేశారు. మీ తమ్ముడు చేసిన అవినీతి, నీ బావమరిది అమృత్ టెండర్లు, సింగరేణిలో అవినీతిపై కమిటీ వేసేందుకు నీవు సిద్ధమైతే, నేను సిద్ధమే అని హరీష్ రావు స్పష్టం చేశారు.హౌస్ కమిటీ వద్దు, సీబీసీఐడీ వద్దు, సిట్టింగ్ జడ్జితో విచారణకు రావడానికి దమ్ముందా అని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి అంశం నుంచి డైవర్షన్ కోసం మా మీద బురద జల్లుతున్నారు. మిగతా2లో...

# యుద్ధం సవాళ్ల వేళ ... తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : ప్రధాని మోడి



**న్యూఢిల్లీ,మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):** పశ్చిమాసియాలో గత నెల రోజులుగా కొనసాగుతోన్న యుద్ధం ... ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లను సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోడి అన్నారు. 132వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. మోడి మాట్లాడుతూ ... ఈ మార్చి నెలలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కీలక ఘటనలు జరిగాయని అన్నారు. గతంలో కోవిడ్ కారణంగా ప్రపంచమంతా అనేక సమస్యలు ఎదుర్కొందని, దాని నుంచి బయటపడిన తర్వాత.. మిగతా2లో...

# పలు పద్దులకు అసెంబ్లీ ఆమోదం




**హైదరాబాద్,మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):** పలు పద్దులకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఆదివారం శాసనసభలో విద్య, వైద్యం, రోడ్లు, భవనాలు, కార్మిక, ఉపాధి, అటవీ, పర్యావరణం, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖల పద్దులపై శాసనసభ చర్చించింది. పద్దులపై జరిగిన చర్చకు విద్య, వైద్యానికి సంబంధించి వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు, భవనాలశాఖకు సంబంధించి శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మికశాఖ మంత్రి వివేక్, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సమాధానమిచ్చారు. అనంతరం స్పీకర్ సభను సోమవారం ఉదయం మిగతా2లో...

# భవిష్యత్ టీడీపీదే...

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాలు, కష్టం వల్లే వచ్చిందని చెప్పారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం ఒత్తిడితో రాష్ట్రంలోని ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తే ప్రజలే రోడ్డెక్కి ఉద్యమించారని, ఇదొక రికార్డు అని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమానికి నాంది పలికింది టిడిపి ప్రభుత్వాలే అని వెల్లడించారు. మహిళలకు నాడు స్థానిక ఎన్నికల్లో కల్పించిన రిజర్వేషన్ దశాబ్దాల తర్వాత 33 శాతం రిజర్వేషన్‌కు అడుగులు పడడానికి కారణమయ్యిందని చెప్పారు. ఈసారి 50 శాతం సీట్లు పెరుగుతున్నాయని, 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని చెప్పారు. పార్టీ కోసం పనిచేసే వాళ్లకే పదవులు ఇస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకు ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇస్తామని పునరుద్ఘాటించారు. కార్యకర్తల వల్లే ఇక్కడ ఉన్నామని విషయాన్ని ఎమ్మెల్యేలు, మంత్రులు బాగా అర్థం చేసుకోవాలని తెలిపారు. కార్యకర్తలను పట్టించుకోని వాళ్లు, ఇబ్బంది పెట్టే నాయకులు తమకు అవసరం లేదన్నారు. కష్టపడే కార్యకర్తలు, నేతలను గుర్తించే బాధ్యత లోకేష్‌దే అని తెలిపారు. ప్రజలతో మమేకం కావాలని, సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పిస్తామని, న్యాయబద్ధమైన సంపాదన వచ్చేలా సహకరిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. సామాజిక పెన్షన్లు, తల్లికి వందనం, స్త్రీ శక్తి, మత్స్యకారుల సేవలో, అన్నదాత సుఖీభవ, డిఎస్సి భర్తీ వంటి వాటిని అమలు చేశామన్నారు. ఈ ఏడాది కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, భవిష్యత్‌లోనూ పెంచబోమన్నారు. అమరావతిలో మొదటి ప్రారంభించిన పనులు 2028 ఆగస్టుకు పూర్తిచేసి ప్రధాన మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఫ్యూచర్ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నామని, ఇక మూడు ముక్కలాట లేదన్నారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని, అదే అమరావతి అని వివరించారు. భవిష్యత్‌లో పోలవరాన్ని కూడా పూర్తిచేస్తామన్నారు. టిడిపి అభివృద్ధి రాజకీయాలు చేస్తోందని, వైసిపి చేసే తప్పుడు ప్రచారాలను పార్టీ తిప్పికొట్టాలని చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉండాలని, చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలని తెలిపారు. వచ్చే అన్ని ఎన్నికల్లోనూ ఎన్‌డిఎ గెలవాలని చెప్పారు. అన్ని పదవుల్లోనూ జనాభా దామాషా పద్ధతిన అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చంద్రబాబుతో అండమాన్ నికోబార్ టిడిపి అధ్యక్షులు మాణిక్య యాదవ్, తెలంగాణ నాయకుడు నర్సింహులు మాట్లాడారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సారి వేదికపై యువ నేతలకు పెద్దపీట వేశారు. వేదికపై కార్యకర్తలను, సభికుల్లో సీనియర్ నేతలను కూర్చొబెట్టారు. అనంతరం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో 60 నియోజకవర్గాలకు చెందిన సీనియర్ కార్యకర్తలతో కలిసి చంద్రబాబు, లోకేష్ భోజనం చేశారు.

# పుష్కరాల నిర్వహణకు టెక్నికల్ ఇంజనీర్ల కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటించి 15 లేదా 20 రోజుల్లోగా నివేదికను అధికారుల కమిటీకి అందజేయాలన్నారు. ఇంజనీర్ల కమిటీ నివేదికను అధికారుల కమిటీ పరిశీలించి, పూర్తి అంచనాలతో నివేదికను క్యాబినెట్ సబ్ కమిటీకి పంపాలని తెలిపారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తరువాత ప్రణాళికలకు సంబంధించిన నివేదికపై క్యాబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. శాశ్వత, తాత్కాలిక పనులను ప్రాధాన్యతల వారీగా పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని నిర్దేశించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం తలెత్తకుండా ప్రజా భవన్‌లో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ప్రధాన దేవాలయాలు, పర్యాటక ప్రదేశాల్లో ఘాట్ల విస్తరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు, వివిధ ప్రాంతాల మధ్య కనెక్టివిటీ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం అభివృద్ధి, ఆలయ విస్తరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై వారికి సీఎం పలు సూచనలు చేశారు.

# ఏ తల్లిదండ్రులు అనాథలుగా మిగిలిపోకూడదు

(మొదటి పేజీ తరువాయి)

బహిష్కరించాలి. కన్నవారిని చూసుకోలేనివాడు సమాజంలో బతకడానికి వీల్లేదు. తల్లిదండ్రుల పట్ల భక్తి లేని వారికి భయం కలిగించేందుకే ఈ చట్టాన్ని ఎంతో బాధ్యతతో, భావోద్వేగంతో ఆలోచన చేసి తీసుకువస్తున్నాం" అని సీఎం అన్నారు. చూపు లేని తల్లి దండ్రుల చివరి కోరిక అయిన పుణ్యక్షేత్ర దర్శనానికి కావిడిలో కూర్చోబెట్టుకుని తన భుజాలపై తీసుకెళ్లిన శ్రవణ కుమారుడు నేటి సమాజానికి ఆదర్శమన్నారు. రేమండ్స్ కంపెనీ చైర్మెన్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత విజరు పథ్ సింఘానియా తాను సంపాదించిన రూ.1,000 కోట్ల ఆస్తిని కొడుకుకు ధారపోసి, అతను చేసిన ద్రోహంతో అనామికుడిగా తనువు చాలించారని ఆవేదన వ్యక్తం చేశారు. "పిల్లలకు సర్వస్వం ఇచ్చి తప్పు చేశాను. నేను చేసిన తప్పు ఏ తల్లిదండ్రులు చేయకూడదని ఆయన తన ఆత్మకథ "ఇన్ కంప్లీట్ లైఫ్"లో చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. శ్రవణ కుమారుడి గాథ అజరామరమైతే... వేల కోట్లు సంపాదించినా కన్న వారి ఆదరణలేక అనామకుడిగా కన్నుమూసిన విజయ్ పథ్ సింఘానియా ఉదంతం ఆధునిక సమాజపు చీకటి కోణాన్ని ఆవిష్కరించింది" అని సీఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. ప్రజా ప్రతినిధులను కూడా ఈ చట్టం పరిధిలోకి తెచ్చామని పేర్కొన్నారు. కొడుకులతో పాటు ఉద్యోగం చేసే కూతుళ్లకు కూడా ఈ చట్టం వర్తిసుందన్నారు. కుటుంబం అంటే కొడుకైనా, కూతురైనా ఇద్దరూ సమానమేనన్నారు. ఆడబిడ్డలకు తల్లిదండ్రులపై ప్రేమ ఉన్నా... మెట్టినింటి బాధ్యతలతో ఏమీ చేయలేకపోతున్నారనే దృష్టితోనే చట్టాన్ని రూపొందించామని వివరించారు. ఈ చట్టంతో వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించేందుకు బలమైన ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. చట్టం తమ ఇంటి మెట్టెక్కకుండానే కన్న వారిని పిల్లలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లు సామాజిక పరివర్తన క్రమంలో మైలురాయని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ అన్నారు. ఈ బిల్లును సభ్యులందరూ ఎకగ్రీవంగా ఆమోదించాలని కోరారు. అనంతరం బిల్లుకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు మద్దతు తెలపడంతో సభ ఏక గ్రీవంగా ఆమోదించింది.

## పరిహారం పెంచడం సాధ్యం కాదు

వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు కూనంనేని సాంబశివరావు, పాయల్ శంకర్, జాఫర్ హుస్సేన్, ఆదినారాయణ చేసిన సవరణలు, ప్రతిపాదనలపై ఈ సందర్భంగా సీఎం వివరణ ఇచ్చారు. వద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చిందనీ, ఆ చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదన్నారు. కేంద్రం చేసిన చట్టానికి భిన్నంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఈ కొత్త చట్టం ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని వ్యాఖ్యానించారు. అయితే మన అభిప్రాయాలను, ఆలోచనలను సభ ద్వారా కేంద్రానికి విన్నవిద్దామని సీఎం పేర్కొన్నారు.

# పలు పద్దులకు అసెంబ్లీ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

10 గంటలకు వాయిదా వేశారు. అంతకు ముందు జరిగిన చర్చలో ఎంఐఎం శాసనసభ్యులు మహ్మద్ పాషాఖాద్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, బీజేపీ సభ్యులు కాటెపల్లి వెంకట రమణారెడ్డి, కాంగ్రెస్ సభ్యురాలు డాక్టర్ రాగమయి, కాంగ్రెస్ సభ్యులు బి.మనోహర్ రెడ్డి, బీజేపీ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సభ్యులు ఆది శ్రీనివాస్, సీపీఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మంత్రులు మంజూరు నిస్తున్నా క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదని విమర్శి ంచారు. మంత్రుల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. విద్యకు బడ్జెట్ పెంచాలని కోరారు. యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీ చేయకుండా ఉన్నత విద్య బలోపేతం కాదని తెలిపారు. రోడ్డెక్కుతున్న కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీఈవోలుగా ఇతర శాఖల వారిని నియమించొద్దని సూచించారు. అసంఘటితరంగ కార్మికుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏజెన్సీల దోపిడీ నుంచి కాపాడాలన్నారు. సింగరేణిలో కనీస వేతనాల సమస్యను పరిష్కరించాలనీ, ఆర్టీసీలో యూనియన్లను పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి వివేక్ సమాధానమిస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లపై రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తుంది. ఆ తర్వాత నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు సూచన బాగుందనీ, అసంఘటితరంగ కార్మికులకు లబ్ధి జరిగేలా ఆలోచిస్తామని మాటిచ్చారు. గిగ్ వర్కర్ల సంక్షేమానికి సంబంధించిన బిల్లును శాసనసభలో సోమవారం ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి, కృష్ణా నదుల్లో తెలంగాణ వాటాను కాపాడుకుంటూ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య, ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేసేందుకు తీసుకున్న, తీసుకుంటున్న చర్యలను వివరించారు. వైద్యారోగ్యశాఖలో సిబ్బంది కొరత లేకుండా నియామకాలు చేపడుతున్నట్టు తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత 10 ఏండ్లలో నిర్లక్ష్యం చేసిన అటవీ, దేవాదాయశాఖలను గాడిలో పెడుతున్నామని చెప్పారు.



# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి అరుదైన గుర్తింపు

**న్యూఢిల్లీమార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మరో అరుదైన ఘనత సాధించారు. దేశంలో పవర్‌ఫుల్ ఇండియన్స్ (శక్తిమంతమైన భారతీయులు) జాబితాలో ఆయన చోటు సంపాదించారు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రకటించిన వంద మంది శక్తివంతమైన భారతీయుల జాబితాలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు 90వ స్థానాన్ని పొందారు. మోదీ ప్రస్తుత కేబినెట్‌లో అత్యంత పిన్న వయస్కుడు అయిన కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు గుర్తింపు పొందారు. గతేడాది 2025 అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా (AI 171) విమాన ప్రమాదం.. అలాగే ఇండిగో విమానయాన సంక్షోభాలను పౌర విమానయాన శాఖ మంత్రిగా ఆయన సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. అదే విధంగా దేశీయ ఏరోస్పేస్ తయారీ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, విమాన ప్రయాణాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఆయన కృషి చేస్తున్నారు. లోక్‌సభ సభ్యుడిగానే కాకుండా కేంద్ర మంత్రిగా పార్లమెంటులో బలమైన ప్రాంతీయ గళాన్ని ఆయన తనదైన శైలిలో వినిపిస్తున్నారు. అలాగే పలు సామాజిక అంశాలపై నిరంతరంగా ఆయన పోరాటం చేస్తున్నారు. రాజకీయాల్లోకి రాక ముందు రామ్మోహన్ నాయుడు మంచి ఫొటోగ్రాఫర్ కూడా. నరేంద్ర మోదీ క్యాబినెట్‌లో 38 ఏళ్ల అత్యంత పిన్న వయస్కుడైన కేంద్ర మంత్రుల్లో ఒకరిగా రామ్మోహన్ నాయుడు గుర్తింపు పొందారు.

# గుజరాత్‌లో దళితులపై కక్ష: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):** గుజరాత్‌లో బిజెపి ప్రభుత్వ హయాంలో దళితుల అణచివేత ఎక్కువ అయిందని కాంగ్రెస్ నేత, ఎంపి రాహుల్ గాంధీ విమర్శించారు. బిజెపి సంకుచితవాదంతో విద్వేషకర వాతావరణం నెలకొంది. దళితులు, ఆదివాసీ వర్గాలపై దాడులు , వారిపట్ల వివక్ష పెరుగుతోందని అన్నారు. గుజరాత్‌కు చెందిన దళితులు, ఆదివాసీలతో తాను ఇటీవల మాట్లాడినప్పుడు, వారి సాధకబా ధకాలు తెలిసివచ్చాయని ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. వారి సాధకబాధకాలను తెలియచేయాల్సిన కనీస బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. 2016 ఉన్నా దారుణ ఉదంతం బాధితుల పట్ల తాము పూర్తిగా సంఘీభావం వ్యక్తం చేస్తున్నామని, వారికి పూర్తి స్థాయి న్యాయం జరిగే వరకూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తనను కలిసిన బాధితులలో ఉన్న దళితులు కూడా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. గుజరాత్ దళితులతో తాను మాట్లాడినప్పుడు వారి కష్టాలు నష్టాల గురించి ఎంతో అవగావహన కల్గింది. ఆందోళన కల్గించాయని రాహుల్ తెలిపారు. వారికి న్యాయం కోసం మరింతగా స్పందించాల్సిన అవసరం ఉందనే అంశాన్ని గుర్తించానని పేర్కొన్నారు.

# ఇక భూతల పోరు?

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధనౌకగా పేరొందింది. అంతకు ముందు చైనాకు సవాలు విసురుతూ కొంతకాలం జపాన్ తీరంలో మొహరించుకుని ఉంది. అతి కొద్దిరోజుల్లోనే పశ్చిమాసియాకు అత్యంత సుశిక్షితులైన పదివేల మంది వివిధ స్థాయిల సైనికులను పంపిస్తుందని ట్రంప్ ఇటీవల తెలిపారు. చర్చల్లో పురోగతి ఉందని చెపుతూనే ఇరాన్‌పై ఇకపై దాడి తీవ్రస్థాయిలో ఉంటుందని హెచ్చరిస్తూ వస్తున్నారు. గత 20 సంవత్సరాలలో ఎప్పుడూ లేని విధంగా అమెరికా సేనలు ఇప్పుడు అత్యధిక సంఖ్యలో పశ్చిమాసియాకు చేరాయి. ఇంతవరకూ వైమానిక,క్షిపణుల దాడులలో ఇరాన్ సైన్యం ఎప్పటికప్పుడు శక్తివంతంగా ఉండటం, మరో వైపు అమెరికా సైనిక స్థావరాల ఉన్నాయనే కారణంతో అత్యంత కీలకమైన గల్ఫ్ దేశాలను దెబ్బతీస్తూ ఉండటంతో వెంటనే తీవ్ర కార్యాచరణలో భాగంగా ట్రంప్ ఆదేశాలతోనే భూతలపోరుకు అమెరికా సేనలు సిద్ధం అయినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో ఇప్పుడున్న బలగాలతోనే ఇరాన్ లోని అత్యంత కీలకమైన వ్యూహాత్మక ప్రాంతాల్లోకి ఇరాన్ సైనికులు చేరుకుని దాడులకు ,స్వాధీనప్రక్రియకు దిగుతారని వెల్లడైంది. అయితే తక్షణ రీతిలో భూతల దాడులకు అమెరికా దిగుతుందా? లేక మరింత అదును కోసం వేచి చూస్తుందా? అనే విషయంపై స్పష్టత రాలేదు. అమెరికా సేనలొస్తే తగులబెట్టేస్తాం శవపేటికలే భూతల దాడుల హెచ్చరికలపై ఇరాన్ స్పీకర్ స్పందన అమెరికా భూతల దాడులకు సిద్ధం అవుతుందనే వార్తలపై ఇరాన్ స్పీకర్ మెహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్ తీవ్రంగా స్పందించారు. అమెరిక సేనలు ఇరాన్ నేలపైకి వచ్చే ఘడియల కోసం చూస్తున్నాం. వారు చేరుకోగానే మా మంటల్లో వారు మాడిపోవల్సిందే. వారినే కాకుండా వారి ప్రాంతీయ స్థాయి వాటాదార్లను కూడా తగు విధంగా శిక్షిస్తామని ఆయన ఘాటైన పదజాలంతో మండిపడ్డారు. అమెరికాకు ధైర్యముంటే ఇరాన్‌పై పదాతిదళ దాడులకు దిగమనండి చూద్దాం అని సవాలు విసిరారు. వారు ఇక్కడికి వస్తే తమ ప్రతీకారం ఎంతతీవ్రంగా ఉంటుందనేది వారికే కాకుండా వారి మిత్ర దేశాల వారికి కూడా తెలిసివస్తుందన్నారు. ఇక అమెరికా నుంచి వెలువడుతున్న చర్చల ప్రతిపాదన గురించి మాట్లాడుతూ వారి షరతులకు తలొగ్గేది లేదన్నారు. అమెరికా నుంచి 15 అంశాల ఫార్మూలా అందింది.

# ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

**అమరావతి :మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్)::** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులను , బదిలీ చేసింది. ఏపీఈడీబీ సీఈవోగా సగిలి షణ్మోహన్‌ను నియమించింది. ఏపీఐఐసీ ఎండీగా ఎఎస్ దినేష్‌కుమార్ , గుంటూరు జిల్లా కలెక్టర్‌గా సాయికాంత్ వర్మను ,విశాఖ జిల్లా కలెక్టర్‌గా అభిషిక్త్ కిషోర్‌ను నియమించింది. కాకినాడ జిల్లా కలెక్టర్‌గా ఎంఎన్ హరేందిర ప్రసాద్, అల్లూరి జిల్లా కలెక్టర్‌గా టి.నిశాంతిని, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా తమీమ్ అన్సారియాను కూటమి ప్రభుత్వం నియమించింది .

# సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా...?

(మొదటి పేజీ తరువాయి)

మీరు ఎటువంటి తప్పు చేయకుంటే, విచారణకు రావాలని సవాల్ విసిరారు. మీ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల టెండర్లు పొంగులేటికే ఇచ్చావు. అలాగే, నీ కలల ప్రాజెక్ట్ మూసీ పునరుద్ధరణ మంత్రి పొంగులేటికి ఇచ్చారు. అందుకే పొంగులేటిని కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నావని విమర్శించారు. 20 స్కామ్‌లపై విచారణకు మేము లేఖ రాశాం. సీఎం రేవంత్‌కు దమ్ముంటే వాటిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# యుద్ధం సవాళ్ల వేళ ... తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : ప్రధాని మోడి

(మొదటి పేజీ తరువాయి)

దేశాల మధ్య కొనసాగుతోన్న యుద్ధాలు పరిస్థితులను మార్చేశాయని తెలిపారు. ప్రస్తుతం అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతోన్న యుద్ధం గురించి మాట్లాడారు. గల్ఫ్ దేశాల్లో ఉంటున్న ప్రవాస భారతీయులకు సాయం అందిస్తున్న ఆయా ప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇంధన సరఫరాకు కీలకమైన ప్రాంతాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సంక్షోభం తలెత్తిందని వివరించారు. ఈ క్లిష్ట సమయంలో ప్రజలందరూ ఐక్యతతో ఉండాలని మోడి పిలుపునిచ్చారు. తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని కోరారు. సంక్షోభాన్ని రాజకీయం చేస్తున్నవారిని మోడి హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని.. ఇది 140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన విషయమని అన్నారు. ఇక్కడ స్వార్థపూరిత రాజకీయాలకు తావు లేదని చెప్పారు. తప్పుడు ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం చేసే ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని ప్రధాని మోడి విజ్ఞప్తి చేశారు.

# కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

పాటు పార్టీ శ్రేణులందరికీ ఆయన తన అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ఐక్యత అత్యంత కీలకమని, ఈ స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. దివంగత నందమూరి తారక రామారావు 'తెలుగువారి ఆత్మ గౌరవం' అనే నినాదంతో స్థాపించిన తెలుగుదేశం పార్టీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక సంచలనం సృష్టించిందని పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో బలంగా నిలబడటం వెనుక గొప్ప పోరాట చరిత్ర ఉందని అన్నారు. పార్టీ ప్రస్థానంలో ఎదురైన ఎన్నో క్లిష్ట పరిస్థితులను, ఒడిదుడుకులను చంద్రబాబు తన అపారమైన రాజకీయ అనుభవంతో అధిగమించారని కొనియాడారు. ఆయన నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో స్థైర్యాన్ని నింపిందని ప్రశంసించారు. రాజకీయ లక్ష్యాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అజెండాగా చంద్రబాబు పార్టీని ముందుకు నడిపించిన తీరు స్ఫూర్తిదాయకమని పవన్ పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలోనూ, ప్రజా సమస్యలపై పోరాడటంలోనూ చంద్రబాబు తనదైన ముద్ర వేశారని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కూటమి ఐక్యతతోనే సాధ్యమని స్పష్టం చేసిన పవన్ కల్యాణ్, ఈ ఐక్యతను, స్నేహబంధాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటూ ముందుకు సాగుదామని తన ప్రకటనలో పిలుపునిచ్చారు.

# రామన్న గ్రామ స్వరాజ్యం చంద్రన్న తో సాధ్యం
## : గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 29 రిపబ్లిక్ న్యూస్**

స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కలలు కన్నా గ్రామ స్వరాజ్యం ప్రస్తుత కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సాధ్యమవుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రమైన చౌడేపల్లిలో ఘనంగా నిర్వహించారు.బస్టాండ్ నందు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత పేద బలహీన బడుగు వర్గాలలో ఆనందోత్సాహాలు నెలకొని ఉన్నాయన్నారు. తెలుగువాడి వాడి వేడి తెలియజేసిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత భారత దేశంలో సంక్షేమం అంటే అందరికీ తెలిసిందన్నారు 44 ఏళ్ల తెలుగుదేశం పార్టీ సేవలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోయకొండ సుబ్బు, శ్రీధర్ రాజు , అర్జున్ రాయల్ ,ముని వెంకటప్ప,పరమేష్, కుమార్ రెడ్డి ,ధర్మ తేజ, పవన్ కుమార్, నాగరాజు రెడ్డి ,ఘనీ, సుబ్రహ్మణ్యం రెడ్డి, వెంకట్ రమణ, వెంగళపల్లి రమణ , నాగముణి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతి పేరుతో మళ్లీ రైతుల మోసం
## చంద్రబాబు పై వైఎస్సార్సీపీ విమర్శలు

**శాసన మండలిలో బిల్లు ఎందుకు లేదు?**

**దోపిడీ, అవినీతి బయటపడుతుందని భయమా? ఎస్.వి. మోహన్ రెడ్డి ప్రశ్న**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 29)**కర్నూలు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి. మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్‌లో అమరావతి రాజధాని అంశంపై తీవ్ర విమర్శలు చేశారు. నారా చంద్రబాబు నాయుడు. రైతులను మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యారని ఆయన ఆరోపించారు.అసెంబ్లీలో అమరావతి రాజధాని బిల్లును ప్రవేశపెట్టి ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని, అయితే ఆంధ్రప్రదేశ్ శాసన మండలి లో బిల్లును ప్రవేశపెట్టలేదని విమర్శించారు. వైఎస్సార్సీపీ సభ్యుల ప్రశ్నలకు భయపడి మండలిలో బిల్లు పెట్టలేదని అన్నారు.వైఎస్సార్సీపీ ఎప్పుడూ అమరావతికి వ్యతిరేకం కాదని స్పష్టం చేస్తూ, రాజధాని పేరుతో జరుగుతున్న దోపిడీ, అవినీతికే వ్యతిరేకమని తెలిపారు. మండలిలో బిల్లు ప్రవేశపెడితే అవినీతి బయటపడుతుందని, అందుకే ప్రభుత్వం వెనక్కి తగ్గిందని ఆరోపించారు.అమరావతి ప్రాజెక్ట్‌లో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందని, రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లు, అభివృద్ధి పనులు జరగలేదని పేర్కొన్నారు. వెంటనే శాసన మండలిలో రాజధాని బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.

# సుద్దవాగు వరద సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు
## రూ.6 కోట్లతో రక్షణ గోడ నిర్మాణం :మంత్రి టీజీ భరత్ గుప్తా





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 29)**

సుద్దవాగు వెంబడి రక్షణ గోడ నిర్మాణం ద్వారా దశాబ్దాలుగా శ్రీరామ్ నగర్, లక్ష్మీనగర్ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఈ విషయాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా వెల్లడించారు.ఆదివారం నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్‌తో కలిసి మంత్రి లక్ష్మీనగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతాల్లో సుద్దవాగును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 23, 24వ వార్డుల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ ప్రాజెక్ట్‌కు జలవనరుల శాఖ నుండి రూ. 2.5 కోట్లు, నగరపాలక సంస్థ నుండి రూ. 3.5 కోట్లు మంజూరై, మొత్తం రూ.6 కోట్లతో రక్షణ గోడ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో వరద నీరు ప్రభావం తగ్గించి, పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ చర్యలు ఉపయోగపడతాయని మంత్రి పేర్కొన్నారు.

# పేద,బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం
## ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ
### చైర్మన్ జే.వీ.లక్ష్మీకాంతరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, సర్పంచ్ వై.మాణిక్యమ్మ .

**పాములపాడు మార్చి 29 రిపబ్లిక్ న్యూస్:-**పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ఈరోజు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ జే.వి.లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడు, గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, యూనిట్ ఇంచార్జ్ ఎస్.ఆదిరెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జండా ఆవిష్కరణ కార్యక్రమంలో అందరూ నాయకులతో, కార్యకర్తలతో కలిసి జండా ఎగురవేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, భారీ కేకులు కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని సంతోషంగా సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ జే.వీ.లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు కంభం మోహన్ గౌడ్, గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, యూనిట్ ఇంచార్జ్ ఎస్.ఆదిరెడ్డి, తదితరులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు పేదవానికి కూడు, గూడు, గుడ్డ అందాలనే నినాదంతో తెలుగుదేశం







పార్టీని స్థాపించడం జరిగిందని, పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి దేశంలోనే చరిత్ర సృష్టించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, 44 సంవత్సరాలుగా పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా జండా వదలకుండా పోరాటాలు చేసిన కార్యకర్తలకు 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జె.రత్నమ్మ. మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సోమ్లా నాయక్, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు కె.విక్రమ్ గౌడ్ , వార్డ్ మెంబర్స్ ఎం.లెనిన్ బాబు, జి.రమేష్, ఎన్.జోసెఫ్, విశ్రాంత ఉపాధ్యాయుడు వై.ధానమయ్య, గ్రామ నాయకులు ఎం.బాలస్వామి, ఎ.చంద్రశేఖర్ గౌడ్, ఎం.చిన్న ఎల్లసుబ్బుడు, చాకలి వెంకటసుబ్బయ్య, జి.మధు సుధాకర్, ఆర్.మహానంది, డి.మల్లికార్జున నాయుడు, డాక్టర్ చంద్ర గౌడ్, శంకరాములు నాయక్, వై.వెంకటేశ్వర రెడ్డి, చల్ల.కృష్ణారెడ్డి, వేమా నారాయణరెడ్డి, చెన్నకేశవరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పవన్, వి.ఇశ్రాయేలు, పి.సంతోష్, కె.సుధాకర్, చంద్ర గౌడ్, డి.హుస్సేన్, వి.సుబ్బయ్య, వై.వెంకటరమణ, ఎం.వెంకటేశ్వర్లు, మౌలాలి, ఎం.నవీన్, ఏ.చరణ్, అబ్రహాం, శ్రీనివాసులు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది.

# తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా
## కర్నూలులో ఎన్టీఆర్‌కు నివాళులు -కార్యకర్తలే పార్టీ బలం

**గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో వేడుకలు -కేక్ కట్ చేసి సంబరాలు - సీనియర్ నేతలకు సన్మానం**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 29)**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని కర్నూలులో ఘనంగా నిర్వహించారు. కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి.

ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి, అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కూడా రాష్ట్ర పరిశ్రమల శాఖామాత్యులు టీజీ భరత్, ఎమ్మెల్సీ బెందుల తిరుమల నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు సమర్పించారు.తరువాత జిల్లా పార్టీ కార్యాలయంలో మంత్రి టీజీ భరత్, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, డాక్టర్ కే.వి. సుబ్బారెడ్డి తదితరులు కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1982 మార్చి 29న ఎన్టీఆర్ ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని 1983 ఎన్నికల్లో అఖండ విజయం సాధించి కాంగ్రెస్ పార్టీకి ముగింపు పలికారని పేర్కొన్నారు.

ఎన్టీఆర్ పాలనలో రెండు రూపాయల కిలో బియ్యం, పక్కా ఇళ్లు, పింఛన్లు వంటి పథకాల ద్వారా పేదలకు అండగా నిలిచారని తెలిపారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న భావనతో పనిచేసిన మహానేతగా ఎన్టీఆర్ నిలిచారని కొనియాడారు.ప్రస్తుతం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, నారా లోకేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. పార్టీ సభ్యులకు ప్రమాద బీమా, కార్యకర్తల కోసం ప్రత్యేక నిధి వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు.

కార్యక్రమం ముగింపులో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి ఎంపిక చేసిన సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

# దొంగతనాలకు పాల్పడిన ముద్దాయి అరెస్టు
## 42 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం









**నంద్యాల క్రైం, మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):** గతంలో ఆత్మకూర్, నంద్యాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పగటిపూట కన్నపు దొంగతనాలకు పాల్పడుతూ పోలీస్ లకు దొరకకుండా తప్పిశీచుకొని తిరుగుతున్న ముద్దాయిలను శనివారం జిల్లా ఆత్మకూర్ నుండి వెలుగోడుకు వెళ్ళుదారిలో వెలుగోడు వద్ద గల ఎస్ ఆర్ బి సి కెనాల్ ప్రక్కన గల చెట్ల క్రింద అదుపులోకి తీసుకొవడం జరిగింది. జల్సాలకు అలవాటు ఆత్మకూర్, నంద్యాల టౌన్ నందు పగటి పూట కన్నపు దొంగతనాలకు పాల్పడుతూ వచ్చిన సొమ్మును వెలుగోడు దగ్గర గల ఎస్ ఆర్ బి సి కెనాల్ దగ్గర దాచిపెట్టాడు.ఇతనిపై గతంలో కూడా కుప్పం, పెనుకొండ, కర్ణాటక రాష్ట్రంలోని పెన్షన్ మొహాళ్ల పోలీస్ స్టేషన్ పరిదిలలో కేసులు ఉన్నాయి. పెన్షన్ మొహాళ్ల పోలీస్ స్టేషన్ లోని కేసులలో జైలుకు వెళ్ళి వచ్చినాడు. ఇతను చాలా రోజుల నుండి ఆత్మకూర్, నంద్యాల కేసులలో ముద్దాయి అయినప్పటికి ఎవరికి దొరకకుండా తప్పించుకొని తిరుగుతు నేరములు చేస్తూ ఉన్నాడు. ఆత్మకూర్ సబ్ డివిజన్ డీఎస్పీ రామంజీనాయక్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడి ముద్దాయి కొరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గాలింపు చర్యలు చేపట్టి ముద్దాయిని అరెస్ట్ చెయ్యడం జరిగింది.

దొంగతనం కేసులో ముద్దాయిని కనుగొని అరెస్ట్ చేయుటలో కృషిచేసి పై సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది

# అవినీతి చట్టబద్ధత కోసమే అసెంబ్లీ తీర్మానం

## వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 29, ఉమ్మడి అనంతపురం జిల్లా**
అమరావతి రాజధాని పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తున్న అవినీతిని చట్టబద్ధత చేసుకోవడం కోసమే అసెంబ్లీలో తీర్మానం చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని, రాజధాని పేరుతో చేస్తున్న దోపిడీనే ప్రశ్నిస్తున్నామని స్పష్టం చేశారు.

**తాత్కాలిక హైకోర్టు పేరుతో కాలం గడుపుతున్నారు**
ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ అసెంబ్లీలో అమరావతి రాజధానికి చట్టబద్ధత పేరుతో కూటమి నాయకులు హైడ్రామా నడిపారన్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ ఐదేళ్ల పాటు అమరావతిలో అభివృద్ధికి కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు చేశారని, తాత్కాలిక సచివాలయం, తాత్కాలిక హైకోర్టు పేరుతో కాలం గడుపుతున్నారన్నారు.
2024లో మళ్లీ అధికారంలోకి వచ్చాక అమరావతి రాజధానిలో అభివృద్ధి అంటూ రూ.48 వేల కోట్లు అప్పు చేశారని, అయితే గతంలోనే రాజధాని కోసం 50 వేల ఎకరాలు సేకరించడంతోపాటు ఇప్పుడు మళ్లీ 30 వేల ఎకరాలు సేకరిస్తున్నారన్నారు. విభజన చట్టంలోని హామీలు అమలుచేయడంలేదని తీవ్రంగా విమర్శించారు.

**హక్కుగా రావాల్సిన వాటిపై ఎందుకు తీర్మానం చేయలేదు**
వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే కోసమే అసెంబ్లీ సమావేశం పెట్టారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారన్న భయం వాళ్లలో స్పష్టంగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర విభజన అనేది అన్యాయంగా జరిగింది. ఏపీలో కోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలున్నాయి. విభజన చట్టంలో మనకు హక్కుగా రావాల్సిన వాటిపై అసెంబ్లీలో ఎందుకు తీర్మానం చేయలేదని ఘాటుగా ప్రశ్నించారు. అందులో భాగంగా 2014లో బీజేపీ, జనసేన మద్దతుతో టీడీపీ అధికారంలోకి వచ్చి... మూడున్నరేళ్లు గడిచాక మళ్లీ విడిపోయారు.

**ప్రాజెక్టుల తీర్మానం వీడి డైవర్షన్ పాలిటిక్స్ ఏంటి**
రాజధాని అమరావతిపై గతంలో పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఏంటో అందరికీ తెలుసు. అమరావతి ఒక వర్గానికి పరిమితం అవుతోందని చెప్పలేదా.. గతంలో పోలవరం ప్రాజెక్ట్‌ను చంద్రబాబు ఏటీఎంగా వాడుకున్నారని సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. ఈ రోజు అమరావతిలోనూ అదే జరుగుతోంది. అవినీతిని చట్టబద్ధం చేసుకుంటున్నారు. మొదట ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత అభివృద్ధి అంతా ఒకే చోట కేంద్రీకృతం అయ్యింది. గత అనుభవాల



దృష్ట్యా మరోసారి ప్రాంతీయ విభేదాలు రాకూడదన్న ఆలోచనతో అమరావతిని శాసన రాజధాని, విశాఖను పరిపాలన రాజధాని, కర్నూలును న్యాయ రాజధానిగా చేసి సమగ్ర అభివృద్ధి చేయాలని వైఎస్ జగన్ భావించారన్నారు. ఈ రోజు అమరావతి రాజధాని కోసమే కాదు.. విభజన చట్టంలో పేర్కొన్న హామీల అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. రైల్వే జోన్ ,విశాఖ ఉక్కు,ప్రత్యేక హోదా,పోలవరం,రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కోసం తీర్మానం చేయాలని వీటి గురించి పట్టించుకోకుండా డైవర్షన్ పాలిటిక్స్ ఏంటి అని సూటిగా ప్రశ్నించారు.

**విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణం బాధ్యత కేంద్రానిది కాదా..**
పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు 45.72 మీటర్లు ఉండాల్సి ఉంటే దాన్ని 41.15 మీటర్లకు కుదిస్తున్నారు. ప్రాజెక్ట్‌ను కుదిస్తే 190 టీఎంసీల నిల్వ సామర్థ్యం సాధ్యమవుతుందా..
రాష్ట్రమంటే అమరావతి ఒక్కటే కాదు. ఇప్పటికే రూ.50 వేల కోట్లు అప్పు చేశారు. మళ్లీ రూ.50 వేల కోట్లు అప్పు చేసి ప్రజలపై భారం మోపడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడిన రాయలసీమ గురించి ఆలోచించారా .. గతంలో కర్నూలుకు వచ్చిన లా యూనివర్సిటీని తరలించేశారు. హైకోర్టు అమరావతికి పంపారు. ఎయిమ్స్ వస్తే మంగళగిరికి తీసుకెళ్లారు.
రాజధాని 'అమరావతి వద్దే' అంటూ అసెంబ్లీలో తీర్మానం వెనుక అవినీతి దాగుంది. రాజధాని ప్రకటనకు ముందే అప్పటి మంత్రులు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున అక్కడ భూములు కొన్నారు. ఇప్పుడు రేట్లు పెంచుకోవడం కోసం 'అమరావతి వద్దే' అంటూ చట్టబద్ధం చేసుకుంటున్నారు. ప్రజలు ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకుంది రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికా..

**మళ్లీ జగన్ వస్తాడన్న భయంలో కూటమి నేతల్లో ఉంది**
గెలుపు, ఓటములు అనేవి సహజం. 2019లో మీరు 23 సీట్లకే పరిమితం అయ్యారు. మళ్లీ అధికారంలోకి రాలేదా.. గెలుపు ఎవరిది అనేది మీరు కాదు, ప్రజలు నిర్ణయిస్తారు. మళ్లీ జగన్ వస్తాడన్న భయంలో కూటమి నేతల్లో ఉంది. అందుకే 'వైకుంఠపాళి' అడ్డొద్దంటూ మాట్లాడుతున్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కర్నూలులో హైకోర్టు, లా యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి. హంద్రీనీవాను విస్తరించాలి. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఏపీపైనే ఆధారపడి నడుస్తోంది. ఇంతకంటే మంచి అవకాశం మళ్లీ రాదు. విభజన చట్టంలోని హామీలను నెరవేర్చడానికి కేంద్రంపై చంద్రబాబు ఒత్తిడి తీసుకురావాలి. ఈ మేరకు తీర్మానం చేసి పంపండి. రాష్ట్ర విభజన సమయంలో పార్లమెంట్‌లో వైఎస్ జగన్ కనిపించలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అపద్ధాలు చెప్పారు. విభజనకు వ్యతిరేకంగా 'స్టాప్ డివిజన్ ఆఫ్ ఏపీ' అంటూ వైఎస్ జగన్ నిరసన తెలియజేశారు. ఆరోజు నేను ఎంపీగా ఉన్నా .. అని గుర్తు చేశారు. ఇకనైనా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్, కూటమి నాయకుడు చౌకబారు విమర్శలు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైయస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, వైయస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగన్న, సాంస్కృతిక విభాగం నగర అధ్యక్షులు కేశవరెడ్డి, మైనార్టీ నాయకులు ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ పెట్రోలింగ్ .. సేఫ్ సొసైటీ

## జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్





**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 29, అనంతపురం**
అనంతపురం పోలీస్ వ్యవస్థలో సాంకేతిక విప్లవానికి నాంది పలికేలా "అనంతపురం పోలీస్ ఏఐ హ్యాకథాన్ 2026" గ్రాండ్ ఫినాలే ఘనంగా ముగిసింది. క్వాంటం టెక్నాలజీతో పెట్రోలింగ్ క్వాంటం ఆప్టిమైజేషన్ ఆధారంగా పోలీస్ పెట్రోలింగ్‌ను అమలు చేస్తే, నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

భవిష్యత్‌లో పోలీసింగ్‌కు గేమ్‌చేంజర్‌గా మారనుంది

ఏఐతో బందోబస్త్‌లో విప్లవం, విద్యార్థులు అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత బందోబస్త్ మేనేజ్‌మెంట్ యాప్‌లు పోలీస్ పనితీరును వేగవంతం చేస్తాయని పేర్కొన్నారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా, సమాజ సమస్యల పరిష్కారంపై యువత దృష్టి పెట్టడం అభినందనీయం అన్నారు."ప్రజల ఇంటి వద్దే పోలీసింగ్" ఇంటరాక్టివ్ ఏఐ రోబోలు, మల్టీలాంగ్వేజ్ పోర్టల్స్ ద్వారా ప్రజలు సులభంగా ఫిర్యాదులు ఇవ్వగలిగే విధంగా వ్యవస్థలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. సైబర్ క్రైమ్‌కు యూత్ సొల్యూషన్స్ సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, యువత రూపొందించిన మనీ ట్రయిల్ ఇంటెలిజెన్స్ సిస్టమ్, ఏఐ వాయిస్ ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్, స్మార్ట్ పెట్రోల్ ఆప్టిమైజేషన్ వంటి ప్రాజెక్టులు పోలీసులకు బలమైన ఆయుధాలుగా మారనున్నాయన్నారు.
ఆయుధంగా ఆవిష్కరణ : కేవలం డిగ్రీలు చదవకుండా, సంక్లిష్టమైన సామాజిక సమస్యలను పరిష్కరించే మార్గాలలో విద్యార్థులు ఆలోచించడం ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. విద్యార్థులు అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత బండోబస్ట్ మేనేజ్‌మెంట్ అప్లికేషన్‌లు భవిష్యత్ పోలీసింగ్‌లో విప్లవాత్మక మార్పులను తీసుకురాగలవన్నారు. ప్రజల ఇంటి వద్దే పోలీసింగ్ : ఫిర్యాదులను స్వీకరించడానికి ఇంటరాక్టివ్ ఏఐ రోబోట్‌లు మరియు బహుభాషా పోర్టల్‌లు పోలీసులకు మరియు ప్రజలకు మధ్య అంతరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. సాంకేతికత కేవలం ఒక సాధనం మాత్రమే కాకుండా సామాన్య పౌరుడికి రక్షణ కవచంలా ఉండాలి. జాతీయ భద్రతలో మీ పాత్ర : నేటి కోడింగ్ రేపటి జాతీయ భద్రతకు పునాది వేస్తుందని, సైబర్ క్రైమ్‌ల పెరుగుదలతో, ఇటువంటి సవాళ్లను ఎదుర్కోవడానికి పోలీసు శాఖకు మీలాంటి యువ ఆవిష్కర్తలు ఎంతో అవసరం అన్నారు. అయితే మీ ఆలోచనలను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందన్నారు.

**ప్రాజెక్ట్‌ల ఉత్తమ ప్రదర్శన జట్లకు బహుమతులు**
ఆదివారం ముగింపు కార్యక్రమం హ్యాకథాన్‌లో భాగంగా, విద్యార్థులు సంక్లిష్టమైన అంశాలపై పరిష్కారాలను అందించారన్నారు. సైబర్ ఫ్రాడ్ మనీ ట్రయిల్ ఇంటెలిజెన్స్ సిస్టమ్ ఎఫ్ ఎఫ్ ఐ ఆర్ డేటా సేకరణ కోసం ఏ ఐ వాయిస్ రోబోస్మార్ట్ బందోబస్త్ డ్యూటీ మానిటరింగ్ సిస్టమ్ .. ఏఐ ఆధారిత డైనమిక్ పోలీస్ పెట్రోల్ ఆప్టిమైజేషన్ సిస్టమ్ స్మార్ట్ ఎలక్షన్ పెట్రోల్ , ఇన్సిడెంట్ రెస్పాన్స్ సిస్టమ్
జ్యూరీ అన్ని ప్రాజెక్ట్‌లను జాగ్రత్తగా మూల్యాంకనం చేసి, అత్యుత్తమ ప్రదర్శన కోసం టాప్ 10 జట్లను ఎంపిక చేశారు. విజేతలకు ఎస్పీ చేతుల మీదుగా నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి అశ్విన్ మణిదీప్, ఇన్ క్రక్స్ ఏఐ ప్రతినిధులు యశ్వంత్, కీర్తిరాజు, సైబర్ వింగ్ సీఐ షేక్ జాకీర్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.
"నేటి కోడింగ్‌డ రేపటి జాతీయ భద్రతకు పునాది" అంటూ యువతకు పిలుపునిచ్చారు






# తుది ఎంపిక మ్యాచ్‌లకు రంగం సిద్ధం

**రిపబ్లిక్ స్పోర్ట్స్, మార్చి 29, అనంతపురం**
క్రికెట్‌లో నూతన ప్రతిభను వెలికి తీసే దిశగా నిర్వహించిన అండర్-19 ఎంపికలు ఉత్సాహంగా నిర్వహించారు. అనంతపురం ఆర్డిటి స్పోర్ట్స్ అకాడమీలో ఆదివారం నిర్వహించిన ఈ ఎంపికలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 166 మంది యువ క్రికెటర్లు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ తదితర విభాగాల్లో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ సెలెక్టర్లను ఆకట్టుకునేందుకు హోరాహోరీగా పోటీ పడ్డారు.

**జిల్లా క్రికెట్‌కు కొత్త ఆశలు**
జిల్లా స్థాయిలో అండర్-19 ఎంపికలు నిర్వహించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభ వెలుగులోకి రానుంది. సరైన అవకాశాలు కల్పిస్తే జిల్లా నుంచి రాష్ట్ర,



జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదగగలరని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఎంపికలు జిల్లా క్రికెట్ భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని భావిస్తున్నారు.

**నైపుణ్యం గల క్రీడాకారులను ఎంపిక చేయడమే లక్ష్యం**
ఈ ఎంపికలు జిల్లా క్రికెట్ భవిష్యత్తుకు ఎంతో కీలకమని క్రికెట్ సంఘం ప్రతినిధులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు యువ క్రీడాకారులు ప్రతిభ కనబరిచి అందరి దృష్టిని ఆకర్షించారు. జిల్లా



జట్టుకు నైపుణ్యం గల క్రీడాకారులను ఎంపిక చేయడమే లక్ష్యంగా ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అండర్-19 తుది జట్టు ఎంపిక కోసం ఏప్రిల్ 1 నుంచి సెలెక్షన్ మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మ్యాచ్‌లలో ప్రతిభ ప్రదర్శన ఆధారంగా తుది జట్టును ప్రకటించనున్నారు. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రత్యేక నైపుణ్యం గల జట్టును పంపేందుకు ఈ ఎంపికలు ఉపయోగపడతాయని అధికారులు ఆశాభావం



వ్యక్తం చేశారు. జిల్లా క్రికెట్ అభివృద్ధికి యువ క్రీడాకారులు ముందుకు రావడం శుభపరిణామమని, భవిష్యత్తులో జిల్లా నుంచి ప్రతిభావంతులైన క్రికెటర్లు రాష్ట్ర, జాతీయ స్థాయిలోరాణించే అవకాశం ఉంటుందని వారు తెలిపారు

# భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం వేడుకలు





**మంత్రాలయం, మార్చి, 29,(రిపబ్లిక్ న్యూస్ ):**మండల పరిధిలోని కల్లుదేవకుంట, రచ్చుమర్రి, మంత్రాలయం, సుగురు, చెట్నీహళ్లి, మాలపల్లి, రాంపురం, తదితర గ్రామాల్లో ఆదివారం మట్టల ఆదివారం వేడుకలు క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రమైన మంత్రాలయం సిఎస్ఐ పాస్టర్ రెవరెండ్ డివిజనల్ చైర్మన్ వేదనాయకం బాబు ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు ఈత మట్టలు గ్రామ పురవీధుల గుండా క్రైస్తవ గీతాలు పాడుతూ యూదుల రాజుకు జయం జయం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు లోక కల్యాణం నిమిత్తం ఈ లోకంలో జన్మించారన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరుల ఎడల కరుణ, దయ, జాలి కలిగి జీవించాలని సందేశమిచ్చారు. ఈ వేడుకల్లో వివిధ గ్రామాల సంఘ పెద్దలు అధిక సంఖ్యలో మహిళలు, పిల్లలు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం



**గుత్తి మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్)**గుత్తి పట్టణంలోని సాయిబాబా మందిరం పైన కళ్యాణమండపంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ కౌన్సిల్ సభ్యులు అంకాల్ రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీ రాష్ట్రం మొత్తం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం జరుగుతుందని ప్రతి మండలంలోని మూడు సంవత్సరాలకు ఒకసారి భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నాయకత్వం దిశ దశ భారతీయ జనతా పార్టీలోకి కార్యకర్తలు చేరుతున్నారు పార్టీ విధి విధానాలు రాష్ట్రంలో సంక్షేమాలు పార్టీ రూపకల్పన ఎంతోమంది త్యాగం ధనుల వల్ల భారతీయ జనతా పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం 1980 ఏప్రిల్ 6 భారతీయ జనతా పార్టీ స్థాపించినప్పుడు కేవలం రెండు సీట్లు ప్రస్థానం నుంచి అటల్ బిహారీ వాజ్పేయి ఎల్కే అద్వానీ చాణిక్యంతో 2014లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది భారత ప్రజల కోసం అభివృద్ధి రంగంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక రంగంలో 11వ స్థానం నుంచి ఎనిమిదో స్థానానికి వచ్చిందని తెలియజేశారు మన పెద్దలు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయులు సమాజంలో మనమంతా ఒకే రకంగా ఉండేలా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బిసి వెంకప్ప మండల అధ్యక్షులు పాలమూరు చంద్రశేఖర్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు నూరుల్ హసన్ మరియు ప్రేమ్ కుమార్ భారతీయ జనతా కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ తెగదొడ్డి తిమ్మారెడ్డి జిల్లా కార్యదర్శి లో కవితా శర్మ బలకా నారాయణ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి లక్ష్మణ్ గౌడ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డివి రంగరాజు సీనియర్ నాయకులు మాజీ చేనేత జిల్లా అధ్యక్షులు మనోహర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బావిగడ ఓబులయ్య మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు హేమలత ఎస్టీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఆదినారాయణ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి మరియు రంగస్వామి రెడ్డి మాజీ పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ మైనార్టీ నాయకులు కరీం హాజీ మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఇటుకలవలి మనోజ్ పట్టణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి విశ్వకర్మ జిల్లా కన్వీనర్ ఏం విరోసి రావు నియర్ నాయకులు పాలమూరు బాబయ్య తురకపల్లి పవన్ పట్టణ ఉపాధ్యక్షుడు మాణిక్యమాచారి ఓబీసీ మచ్చ జిల్లా కార్యవర్గ సభ్యులు రాయల నారాయణ మంగళ రామాంజనేయులు సీనియర్ నాయకులు అధినేని రామాంజనేయులు పామిడి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి మండలంలోని సీనియర్ నాయకులు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ సానుభూతిపరులు అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజా రిపబ్లిక్

సోమవారం 30 మార్చి 2026

# కర్నూలులో మరో వ్యక్తిపై జిల్లా బహిష్కరణ

**మొత్తం 9 మందిపై చర్యలు -హత్య కేసులు సహా పలు నేరాల్లో ప్రమేయం -శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు**

**: కలెక్టర్ డా. ఎ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక**

**కర్నూలు క్రైమ్ (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 29)**
కర్నూలు జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారపేటకు చెందిన పోలిశెట్టి అశోక్ అనే వ్యక్తిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి ఐఏఎస్ మరియు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.



కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న పోలిశెట్టి అశోక్‌పై రౌడీషీట్ నెంబర్ 340 నమోదు కాగా, ఇతడు పలు క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ముఖ్యంగా హత్యలకు సంబంధించిన కేసుల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. గతంలో పలుమార్లు రిమాండ్‌కు వెళ్లినప్పటికీ అతడి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా బహిష్కరణ విధించినట్లు అధికారులు వెల్లడించారు.

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రతిపాదన మేరకు క్రిమినల్ రికార్డులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ చర్యతో కలిపి జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 9 మందిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు అమలు చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు





చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. చెడు నడత కలిగిన మరికొందరి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయని, ప్రజలు చట్టబద్ధంగా జీవించాలని సూచించారు.

# ఇంజనీరింగ్, మెడికల్ సీట్ల పేరుతో సైబర్ మోసాలు

## - అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హెచ్చరిక

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 29)**
ఇంజనీరింగ్, మెడికల్ మరియు బీటెక్ సీట్ల పేరుతో అడ్వాన్స్ పేమెంట్లు తీసుకుంటూ జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సూచించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రముఖ కళాశాలలు, విశ్వవిద్యాలయాల పేర్లు ఉపయోగిస్తూ ఫోన్ కాల్స్, వాట్సాప్ మెసేజ్‌లు, ఫేక్ వెబ్‌సైట్ల ద్వారా సంప్రదిస్తూ "మేనేజ్‌మెంట్ కోటా సీట్లు" పేరుతో అడ్వాన్స్ బుకింగ్ డబ్బులు అడిగి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. "అడ్మిషన్ గ్యారంటీ", "తక్కువ ఫీజుతో సీటు కల్పిస్తాం" వంటి మాయమాటలు చెప్పి అమాయక విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఘటనలు ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయని ఎస్పీ పేర్కొన్నారు.



**ప్రజలకు ఎస్పీ సూచనలు:**
ఏ కళాశాల సీటు కోసం అయినా అధికారిక వెబ్‌సైట్ లేదా కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారానే దరఖాస్తు చేయాలి.

ఫోన్ కాల్స్ లేదా సోషల్ మీడియా ద్వారా వచ్చిన ఆఫర్లను నమ్మి డబ్బులు పంపవద్దు.

వ్యక్తిగత బ్యాంక్ వివరాలు, ఓటిపి లను ఎవరితోనూ పంచుకోకూడదు.

అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైల్స్ డౌన్‌లోడ్ చేయవద్దు.

సైబర్ మోసానికి గురైన వారు వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ కు కాల్ చేయాలని లేదా www.cyber-crime.gov.in- వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. సంఘటన జరిగిన వెంటనే లేదా ఒక గంటలోపు ఫిర్యాదు చేస్తే మోసపోయిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఎస్పీ తెలిపారు.

విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, కేవలం అధికారిక విధానాల ద్వారానే అడ్మిషన్లు పొందాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా టిడిపి సీనియర్ నాయకుడు రామదుర్గం తిమ్మయ్య కు సన్మానం







**చిప్పగిరి ,మార్చ్, 29, (రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వాల్మీకి తిమ్మయ్య కు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు 44 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలలో ఆదివారం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు వైకుంఠం జ్యోతి, వైకుంఠం ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, తెలుగుదేశం పార్టీ జెండాను ఎగర వేసి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, తెలుగుదేశం సీనియర్ నాయకుడు రామదుర్గం తిమ్మయ్య మాట్లాడుతూ మా యొక్క కష్టాన్ని గుర్తించి తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్మానించాలని చెప్పడం చాలా ఆనందకరంగా ఉందని, అనతి కాలంలోనే వైకుంఠం జ్యోతి ,వైకుంఠం శివప్రసాద్ మా కష్టాన్ని గుర్తించినందుకు కృతజ్ఞతలు అని, తెలుగుదేశం పార్టీ కష్టపడిన ప్రతి కార్యకర్తకు అవకాశాలు ఉంటాయని, గత ప్రభుత్వం కాలంలో డిసెంబర్ లో హెచ్ ఎల్ సి కి నీళ్లు వచ్చేవి కాదని ఇప్పుడు వైకుంఠం జ్యోతి కృషి వలన ఇప్పటివరకు నీరు వచ్చాయని, ఆలూరు నియోజకవర్గం ఆరు మండలాల్లో 250 కోట్లతో సీసీ రోడ్లు అభివృద్ధి పనులు ఆరు నెలల కాలంలో జరిగాయని, మన నియోజకవర్గం జిల్లాలో రెండవ స్థానంలో ఉందని ఈ ఘనత వైకుంఠం జ్యోతి, వైకుంఠం ప్రసాద్ కే సాధ్యమైందని ప్రజలకు అందుబాటులో ప్రతిక్షణం ఉంటుందని తెలుగుదేశం పార్టీ అంటే అభివృద్ధి అభివృద్ధి అంటే వైకుంఠం జ్యోతి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, మండల కన్వీనర్ పురుషోత్తం, సాగనీటి అధ్యక్షుడు నగరడోన కిష్టప్ప, చిప్పగిరి మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, బెల్డోన కోణంకి శ్రీనివాసులు, రామదుర్గం యువ నాయకుడు సోము నాయుడు, రామచంద్ర, మాధవులు, డీలర్ అయ్యప్ప, బంటనహాళ్ సురేష్, ఏరూరు నరసింహులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చడమే ఎన్టీఆర్ టిడిపి లక్ష్యం

## :-మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ

**తెలుగు ప్రజలందరికీ 44వ టిడిపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు**

**పాములపాడు మార్చి 29 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, సింగపూర్ తెలుగు సమాజానికి వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. మొదట మాజీ సర్పంచ్ టేకురి రామసుబ్బమ్మ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీకి జై కొడుతూ ఉత్సాహంగా పార్టీ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ వేడుకలను ప్రారంభించారు. భారీ కేకును కటింగ్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏర్పాటు చేసిన సభలో స్టేట్ సివిల్ సప్లై తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువుటద్దం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. "పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా, బడుగు బలహీన



వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నందమూరి తారకరామారావు 44 ఏళ్ల క్రితం ఈ పార్టీని స్థాపించారని . నాటి నుండి నేటి వరకు టీడీపీ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిందని తెలిపారు. "నాడు ఎన్టీఆర్ వేసిన పునాదిపై, నేడు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు . అభివృద్ధికి సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని . కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ప్రజల వద్దకు ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లాలని తెలిపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ జెండాను మోసిన కార్యకర్తలే బలం అని అన్నారు. త్యాగాల వల్లే పార్టీ నేడు ఈ స్థాయిలో ఉందని సీనియర్ నాయకుల అనుభవం, యువ నాయకత్వ ఉత్సాహం కలిసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలని చేకూరి రామసుబ్బమ్మ పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుండి క్రమశిక్షణతో, నిబద్ధతతో పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నారని తెలిపారు. పార్టీ అభివృద్ధిలో వారి పాత్ర చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ)ఆల్ఫ్రైడ్,మాజీ ఎంపీటీసీ శివకుమార్,బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్,వేమా రెడ్డి,రమేష్ రెడ్డి,రత్నాకర్,బాలకృష్ణ ఆచారి,చిన్నస్వామి ఆచారి,యువరాజు,బోనాల భాస్కర్,టేకూరి భాస్కర్,నాగేశ్వర నాయక్,నెంబర్ లక్ష్మన్న,జీవన్న,ప్రసన్న కుమార్,జనసేన శేషు,శీలం శ్రీనివాసులు,చిరంజీవి గౌడ్,కిరణ్,సుబ్బారావు,శేషిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకొండామర్రి వద్ద రోడ్డు ప్రమాదం

## : ఒకరికి తీవ్ర గాయాలు

**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 29 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి బోయకొండ ప్రధాన రహదారి చిన్నకొండామర్రి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బోయకొండ మార్గంలో చిన్నకొండామర్రి కి సమీపాన ఓ ప్రైవేటు బస్సు స్కూటర్ను ఢీకొన్నది ఈ ప్రమాదంలో స్కూటరిస్ట్ నాగరాజా (45) తలకు బలమైన గాయమైంది గాయపడిన అతనిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ నాగరాజా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు .విషయం తెలుసుకున్న ఎస్ఐ చిన్న రెడ్డప్ప సహాయక చర్యలు చేపట్టారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# వాహన తనిఖీల్లో భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకోవాలి



**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 29 రిపబ్లిక్ న్యూస్** వాహన తనిఖీల్లో భక్తుల మనోభావాలు దృష్టిలో పెట్టుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయకొండ గంగాపురంలో అమ్మవారి ఆలయానికి సమీపము నందు పుంగనూరు ఎంవిఐ సుప్రియ వాహన తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా పలువురు యాత్రికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు ఆదివారం అత్యధిక సంఖ్యలో యాత్రికులు కర్ణాటక తమిళనాడు ల నుంచి వస్తుంటారని అయితే వాహన అధికారులు చౌడేపల్లి పుంగనూరు వంటి ప్రాంతాలలో తనిఖీలు చేస్తే బాగుంటుందన్నారు కొండ ఎక్కే మార్గంలో భక్తులను అటకాయించి తనిఖీల పేర్లతో వారి మనోభావాలు దెబ్బతీయడం సమంజసం కాదని హితవు పలికారు కొండపైకి ఎక్కే మార్గంలోని వాహనాలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉంటాయన్నారు కొండ కింద నుంచి అమ్మవారి సన్నిధానం వరకు వృద్ధులు వికలాంగులు సీనియర్ సిటిజెన్లు వంటి వారిని తరలిస్తున్నారు ఇప్పటివరకు ఎలాంటి తనిఖీలు చేయలేదని ఇకపై ప్రభుత్వ నిబంధనలు పాటిస్తారని ఆయన అధికారికి తెలియజేశారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనాలు ఎల్లో బోర్డుతో వెళ్లాలని ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ నందు ఫిర్యాదు చేశారనీ అందువల్లనే తనిఖీలు చేపట్టామని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుప్రియ అన్నారు.కొండపై ఇలాంటివి ఎన్నడు ఇకపై జరగని ఆయన ఈ సందర్భంగా ఆమెకు హామీ ఇచ్చారు వేలాదిగా తరలివచ్చే యాత్రికులను ఇబ్బంది పెట్టరాదని గువ్వల రమేష్ రెడ్డి అధికారులను కోరారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం





**చిప్పగిరి, మార్చి, 29,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం నగరడోన గ్రామంలో ఆదివారం బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాగునీటి అధ్యక్షుడు నగరడోన కిష్టప్ప పాల్గొన్నారు, పార్టీ కార్యకర్తల సమక్షంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు, నందమూరి తారకరామారావు కు ఘనంగా నివాళులర్పించారు, సాగునీటి అధ్యక్షుడు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని నిలపడానికి బడుగుల చేత పాలనాధికారం ఇవ్వడానికి నిరుపేదలకు ఆనందంగా జీవించే హక్కులను కలిగించడానికి 1982 మార్చి 29 తెలుగుదేశం పార్టీని నందమూరి తారకరామారావు స్థాపించారని ,44 ఏళ్లుగా తెలుగు ప్రజల జీవన స్రవంతిలో భాగమైన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొట్టన్న గారి నాగార్జున, గొల్ల రామకృష్ణ, గొల్ల పంపావతి, బోయ వంద్రయ్య, కమ్మ వెంకటరాముడు, కమ్మ రాము ,కమ్మ శ్రీనివాసులు, కొట్టం సుంకన్న, గొల్ల సంజీవ, చంద్రారెడ్డి రామలింగారెడ్డి, కాలనీ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాయుడు, రమేష్, విజయ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**బండి ఆత్మకూరు, మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):-**
బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని పెద్దదేవలాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి భాస్కర్ రెడ్డి పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. ఆవిర్భావం తర్వాత కొద్ది నెలలకే అధికారం చేపట్టిన నందమూరి తారక రామారావు అనేక సంస్కరణలు తీసుకువచ్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. అలాగే ఆయన ఆశయ సాధనకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయన తనయుడు నారా లోకేష్ అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్దినేని శ్రీనివాసులు, వెంకట సుబ్బయ్య, సుగాలి వెంకటేష్ నాయక్ ,ఈశ్వరయ్య నాయక్, బాలచందర్ నాయక్, పెద్ద ఎల్లస్వామి, చిన్న బాలన్న నాయక్, దేవన్న, చంద్ర, అయ్యన్న, చాకలి బుడ్డన్న, సుగాలి దుబ్బన్న, డీలర్ మోహన్, ఈశ్వరయ్య, శివారెడ్డి ,బోయ వెంకటేశ్వర్లు, మల్లయ్య, తెలుగు ఎల్లాలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలతో ఉన్నత శిఖరాలకు చేరాలి

**ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం -ఆదోని అరెకల్ గురుకులంలో ఆకస్మిక తనిఖీ**

**- ఆహారం, వసతులు, ఆరోగ్యంపై సమగ్ర పరిశీలన**










**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 29)**
ప్రభుత్వం అందిస్తున్న విద్య, వసతి, ఆరోగ్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం (దాసు) విద్యార్థులకు సూచించారు.
ఆదివారం ఆదోని మండలం అరెకల్ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలిస్తూ, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.
విద్యార్థులతో మాట్లాడిన మేకల భిక్షం, ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా, వసతులు సక్రమంగా ఉన్నాయా, ఉపాధ్యాయులు పాఠాలు అర్థమయ్యేలా బోధిస్తున్నారా అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే, వసతి గృహంలో అందిస్తున్న భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించి, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని పరిశీలించారు.
భోజనశాల, వంటగది, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేసి పరిశుభ్రత, ఆహార నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.
తనిఖీ అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తిగా అల్పాహారం చేయడం ద్వారా వారికి ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ వెంకట రాముడు, ప్రిన్సిపల్ ఉమాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ కోసం గొడవ

**ఫినాయిల్ తాగిన మహిళ - తొండపాడు గ్రామంలో ఘటన**



**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 29, అనంతపురం జిల్లా**
గ్యాస్ సిలిండర్ తీసుకురాలేదన్న మనస్థాపంతో ఓ మహిళ ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గుత్తి మండలం తొండపాడు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహాలక్ష్మి భర్త హరికృష్ణ గత మూడు రోజులుగా గ్యాస్ సిలిండర్ కోసం గుత్తికి వెళ్లి ప్రయత్నించినప్పటికీ సిలిండర్ లభించక ఖాళీ చేతులతో ఇంటికి తిరిగి వస్తుండేవాడు. ఈ విషయంపై కుటుంబంలో మాటామాటా పెరగడంతో మహాలక్ష్మి తీవ్ర మనస్థాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్యాస్ లేక ఇంటి పనులు చేయలేక ఇబ్బందులు పడుతున్నట్లు కూడా ఆమె పలుమార్లు ఆవేదన వ్యక్తం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆదివారం కూడా సిలిండర్ తీసుకురాకపోవడంతో కోపోద్రిక్తురాలైన మహాలక్ష్మి ఇంట్లో ఉన్న ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను అత్యవసరంగా గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స కొనసాగుతోందని వైద్యులు తెలిపారు. ఈ ఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరా సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# గ్రామీణులకు చేరువైన వైద్యం

**కోటంకలో నిత్య ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం**




**గార్లదిన్నె, వైద్యం, మార్చి 29, అనంతపురం**
గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో స్థానిక శ్రీకంఠం సర్కిల్‌లోని నిత్య ఆసుపత్రి యాజమాన్యం అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కోటంక గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నిత్య ఆసుపత్రి ఎండీ బండి నరేష్, గ్రామ సర్పంచ్ ఎం. లక్ష్మీ ఎర్రిస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం ఈ వైద్య శిబిరానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించారు. ముఖ్యంగా బీపీ, షుగర్, ఈసీజీ వంటి కీలక పరీక్షలను ఉచితంగా నిర్వహించడం గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. సాధారణంగా పట్టణాలకు వెళ్లి చేయించుకునే పరీక్షలను గ్రామంలోనే ఉచితంగా నిర్వహించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు నిఖిలేష్ రెడ్డి, హేమలత, యదు వంశీ నాయక్ పాల్గొని రోగులను పరీక్షించి మందులు, ఆరోగ్య సూచనలు అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహించాలని గ్రామస్తులు కోరారు



# జెరూషలేము శాలలో యేసుక్రీస్తు రాజుగా విజయోత్సవంతో ప్రవేశించిన రోజు ఈ మట్టల ఆదివారం : బ్రదర్ శాంసన్ ఎఫ్రా

**జెరూషలేము శాల ఆధ్వర్యంలో సుమారు 3500 మంది క్రైస్తవులతో కలిసి మట్టల ఆదివారం విజయోత్సవ ర్యాలీ**




**పాములపాడు మార్చి 29 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండల కేంద్రంలోనీ, జెరూసలేం శాల మినిస్ట్రీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన మట్టల ఆదివారం విజయోత్సవం ర్యాలీ నిర్వహించారు. జెరూసలేం మినిస్ట్రీ సంఘ వ్యవస్థాపకుడు బ్రదర్.శాంసన్ ఎఫ్రా మరియు సిస్టర్.పాస్టరమ్మ.మణిమాల ల ఆధ్వర్యంలో మిట్టకందాల రోడ్డులో ఉన్న వైయస్సార్ కాలనీ నుండి పాములపాడు ఏఎన్ఆర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ వరకు జెరూసలేం శాల మినిస్ట్రీ వ్యవస్థాపకులు, మరియు సంఘస్తులు, సుమారు 3500 మంది విశ్వాసులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.
బ్రదర్ శాంసన్ ఎఫ్రా మాట్లాడుతూ మట్టల ఆదివారం మొక్క ప్రాముఖ్యత ఏమిటంటే
ఈరోజు మన మండలకేంద్రమైన పాములపాడులోని, జెరూషలేము శాలలో మనము అందరం కలిసి కట్టుగా యేసుక్రీస్తు చేసిన అనేక అద్భుత కార్యాలు బట్టి మనము యేసుక్రీస్తు ఈ పండుగ గురించి మట్టల ఆదివారం.. సుమారు 2000 సంవత్సరాల క్రితం యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి అనేక రోగులకు గుడ్డివారికి, మరియు దయ్యం పట్టిన వారికి మరియు అనేక కుష్ట రోగులకు స్వస్థత పరిచిన ఏసుక్రీస్తు ఇంకా అనేక బంధకాల్ లో ఉన్నటువంటి వారికి కూడా యేసుక్రీస్తు రక్షించి స్వస్థత పరిచాడు మరణ పడకలో నుండి అనేకమంది రోగులకు సజీవ లెక్కల్లో తీసుకురావడం అది ఒక ఒకే ఒక్కరికి సాధ్యం నిజమైన దేవుడు యేసుక్రీస్తు అని చెప్పడం జరిగింది. తన మరణానికి ముందు వారంలో జెరూషలేము పట్టణంలోకి ప్రవేశిస్తారు. ఆ సమయాన ప్రజలు ఆయనకు స్వాగతం పలుకుతూ తమ వస్త్రాలను , ఖర్జూర కొమ్మలను, మట్టలను, దారిలో పరచి హోసన్నా రక్షించు అని జయధ్వానాలు చేశారు. కాబట్టి ఈ ఆదివారం నుండే పవిత్రవారం లేదా శ్రమల ఆదివారం అని కూడా అంటాము. యేసు సిలువ మరణం మరియు పునరుత్తనానికి ముందు వచ్చే కీలకమైన రోజు ఈరోజు. యేసుక్రీస్తు రాజ కుమారుడిగా ఆహ్వానించిన సంప్రదాయం గుర్తుకు చేసుకునే రోజు మరియు ఖర్జూర మట్టలు యొక్క అర్థం నీతిమంతులకు సాదృశ్యంగా ఉంటుంది.. క్రైస్తవులు, మరియు పెద్దలు, పిల్లలు , సేవకులు, దైవసేవకులు యేసు విశ్వాసులు పెద్ద ఎత్తున యేసు నామమున విజయోత్సవంతో ఊరేగించబడిన యేసు రాజు నామమును గొప్ప చేసిన జనులు.
ఈ మట్టల ఆదివారం యొక్క విశిష్టత మనము మన హృదయాన్ని దేవుడు యేసుక్రీస్తు కి సమర్పించుకోవాలి. ప్రజలు తాటి మట్టలు పరచి ఎలా స్వాగతం పలుకుతారో మన హృదయాల్లో కూడా మన జీవితాల్లో మన కుటుంబాల్లో వెలుగులు నింపాలి అంటే మనము మన హృదయాల్లో దేవుడి చేర్చుకోవాలి. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా దేవుడు సన్మార్గంలో నడవాలని, అందరూ పరలోకానికి వారసులవ్వాలని బ్రదర్ శాంసన్ ఎఫ్రా దైవ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ విశ్వాసులు, పెద్దలు , ఇంచార్జ్ పాస్టరమ్మ మణిమాల, దైవ సేవకులు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి సహకరించిన పోలీస్ సిబ్బందికి బ్రదర్ శాంసన్ ఎఫ్రా కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ పి.చెన్నయ్య, సంఘ సేవకులు శివ, కరుణాకర్, డక్కా శ్రీకాంత్, కలబండి.అంకన్న, నల్లమల్ల.అబ్రహం, గోవిందు, తదితర సేవకులు, క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొని, యేసుక్రీస్తు కి మహిమకారంగా,విజయవంతం చేయడం జరిగింది.

# తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భ దినోత్సవం వేడుకలు







**గుత్తి మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్ )** గుత్తి పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు గుత్తి పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నట విశ్వవిఖ్యాత స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా గుత్తి మరియు పామిడి ఇన్చార్జి యువనేత శ్రీ గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు యువనేతకు ముందుగా గుత్తి మరియు పామిడి తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు ముందుగా యువనేత శ్రీ గుమ్మనూరు ఈశ్వర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం
**యువనేత ఈశ్వర మాట్లాడుతూ**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు వీరిని దృష్టిలో పెట్టుకొని ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీలను రాజకీయంగా ఎదగాలనే ఉద్దేశంతోనే స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు పేద ప్రజలకు న్యాయం జరగాలంటే ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని బీసీల పార్టీ ఏదైనా ఉంది అంటే తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుత్తి మరియు పామిడి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం







**ఓబులవారిపల్లి మార్చి 29 రిపబ్లిక్ న్యూస్.**
దివంగత ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శ్వాస నుండి పుట్టిన తెలుగుదేశం పార్టీ నేడు 44వ ఆవిర్భవ దినోత్సవం జరుపుకుంటున్నదని కూడా చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు, ఓబులవారిపల్లి మండలం మంగంపేట లో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం కడప చెన్నై జాతీయ రహదారి పక్కన ఉన్న తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగినది,ఈ కార్యక్రమం రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చంద్రమోహన్ అనుమోలు ఆధ్వర్యంలో అత్యంత అట్టహాసంగా నిర్వహించడం జరిగినది ముఖ్య అతిథులుగా కూడా చైర్మన్, రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి, మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనేతముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొనడం జరిగినది, ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ రూపానంద రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించిన అనంతరం దివంగత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది అనంతరం రూపానంద్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చడానికి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి అభివృద్ధి ఆశయ సాధన కోసం అన్న ఎన్టీఆర్ శ్వాస నుండి పుట్టింది తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు, తెలుగువారి ఖ్యాతిని దశ దిశలకు వ్యాపింపజేసిన మహనీయుడు అన్న ఎన్టీఆర్ అని ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని మనం జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు ఆయన అడుగుజాడల్లో మనందరం తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు, యువనేత సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి అన్న ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ నేడు 44వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన అడుగుజాడల్లో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీని ప్రభుత్వాన్ని ప్రజా శ్రేయస్సు దృష్ట్యా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ బలపడడానికి అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని అన్నారు, సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ వీరాభిమాని అనుమోలు చంద్రమోహన్ మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ ఆశయాల నుండి పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీ స్థాపించి నేటికీ 44 సంవత్సరాలు కావడం అజీరామరముగా అభివృద్ధి పథంలో పార్టీ పయనించడం గర్వంగా ఉందని అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనలో, మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగుతాడాల్లో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని పార్టీ కోసం ప్రాణం పెట్టి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, బడుగు బలహీన వర్గాల కోసం అన్న ఎన్టీఆర్ లాగా ముఖ్యమంత్రి చంద్రబాబు అనుక్షణం పార్టీ కోసం తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారని ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ ఆశాజ్యోతి నారా లోకేష్ అడుగుజాడల్లో మనందరం ముందుకు సాగాలని పార్టీ అభివృద్ధికి గట్టిగా కృషి చేయాలి అన్నారు, రైల్వే కోడూరు నియోజకవర్గం లోని పెనగలూరు పుల్లంపేట చిట్వేలి రైల్వే కోడూరు ఓబులవారిపల్లి మండలాల్లో గ్రామ గ్రామాన స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండాలు ఎగురవేసి అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, చిన్న ఓరంపాడు జాతీయ రహదారి ఓబులవారిపల్లి కనెక్టివిటీ రోడ్డు లో ఉన్న అన్న ఎన్టీఆర్ విగ్రహానికి, పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువుకట్ట మీద ఉన్న విగ్రహానికి, రైల్వే కోడూరు లోని విగ్రహానికి రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి కార్యకర్తలతో స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేంద్ర నాయుడు నాగేంద్ర నాయుడు వాసుదేవ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, యువ నాయకులు కౌలూరి గజేంద్రనాయుడు ఓబిలి ప్రసాద్ రెడ్డి ఓబులవారిపల్లికి చెందిన అక్బర్ బాషా వెల్లి భాష, జీవిపురం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పనింద్ర సీనియర్ నాయకులు పల్లా నారాయణ, సర్పంచ్ సుబ్బరాయుడు మాజీ సర్పంచ్ చెన్నయ్య బొమ్మరం గ్రామానికి చెందిన బొమ్మల రాజు సుబ్బరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిట్వేలిలో కస్తూరి మరియు కేకే ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు,

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రం చిట్వేలి లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద రాష్ట్ర సాంస్కృతిక మండలి కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు మరియు రాష్ట్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల శాఖ చైర్మన్ కేకే ఆధ్వర్యంలో ఈ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అజయ్ బాబు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు స్థానిక నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొన్నారు కస్తూరి మరియు కేకే ఉమ్మడిగా మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ నిమ్న జాతుల ఉద్ధరణ కోసం వారి జీవితాల్లో వెలుగును నింపడం కోసం గత 44 సంవత్సరాల క్రితం పురుడుపోసుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఈరోజు గ్రామ గ్రామాన పండుగల జరుపుకోవడం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా మన అదృష్టమని ఈ సందర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు మనందరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ఆర్డీటీని కాపాడుకోవడమే

# పెర్రర్‌కు ఘనమైన నివాళి





## ప్రజా ఉద్యమ విజయగాథ

**అనంతపురం సంక్షేమం, మార్చ్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆర్డీటీని కాపాడుకోవడంలోనే ఫాదర్ విన్సెంట్ పెర్రర్ కు ఘన నివాళులు అని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ ఎఫ్ సీ ఆర్ ఏ రెన్యువల్ చేసిన శుభ సందర్భంగా అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి అధ్యక్షతన జరిగిన సంబరాలకు ముఖ్యఅతిథిగా ఆర్డీటీ ప్రోగ్రాం చైర్మన్ మాంచో ఫెర్రర్ ముఖ్య అతిథిగా హాజరై ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేసి సంతోషంగా సంబరాలు చేసుకున్నారు. ఆర్డీటీ ఉమ్మడి జిల్లాలో చేసిన సేవలను ఎప్పటికీ మరిచిపోలేమని అలాగే ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ను మా గుండెల్లో దాచుకుంటామన్నారు. 11 నెలలగా ఆర్డీటీ మాకు దూరం అవుతుందన్న భయం,ఆందోళన,దిగులు చెందామని కేంద్రం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయడంతో సంతోష పడుతున్నామన్నారు. ఆర్డీటీని కాపాడుకోవడానికి కులం మతాలకు అతీతంగా రోడ్లమీద కొచ్చి ఉద్యమాలు చేసిన సందర్భాలని ఎప్పటికీ మర్చిపోలేమని ఇది పూర్తిగా ప్రజల విజయంగా చాటుతామన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల్లో ఎవరు అధికారంలో ఉన్న ఆర్డీటీపై ఆంక్షలు,అడ్డంకులు పెట్టకుండా సేవా కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. సుదీర్ఘకాలం పాటు నిరుత్సాహం,భయానికి లోను కాకుండా ధైర్యంగా సేవ్ ఆర్డీటీ,సేవ్ అనంత అంటూ నినదించిన పోరాట నాయకుల త్యాగాలు వృధా కాలేదన్నారు. ఆర్డీటీని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో ఉద్యమించిన ఉద్యమకారులకు అఖిలపక్ష కమిటీ ఘనంగా సన్మానించి సత్కరించింది.
కార్యక్రమంలో వైయస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్,ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ రవిశంకర్, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక కెవి రమణ. అఖిలపక్ష కమిటీ సభ్యులు కేపీ రాజు,సుగమంచి శ్రీనివాసులు,కుంటిమద్ది ఓబులేసు,శిరీషాల అంజి,అనిల్ కుమార్,దాసగానిపల్లి కుల్లాయప్ప,సురేష్,కృష్ణారెడ్డి, షేకన్నా,టీపీ రామన్న,టీవీ రెడ్డి,వేమన,రేగడి కొత్తూరు ఓబులేసు,పూసల హనుమంతు, గట్టు రామాంజనేయులు, వెంకటేష్,రాహుల్,హరినాథ్ రెడ్డి,రాజేష్, ఉరుముల రాము,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో విషాదం

## : యూరియా నీరు తాగి 20 గొర్రెలు మృతి

**కళ్యాణదుర్గంమార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ కాపరికి చెందిన 20 గొర్రెలు కలుషిత నీరు తాగి మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనతో ఆ కాపరి జీవనోపాధిని కోల్పోయి కన్నీరుమున్నీరవుతున్నాడు.
వివరాల్లోకి వెళ్తే.. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామానికి చెందిన ఓబుళపతి అనే కాపరి, రోజూ మాదిరిగానే నిన్న తన 65 గొర్రెలను మేత కోసం గ్రామ సమీపంలోకి తీసుకెళ్లారు. మధ్యాహ్నం సమయంలో గొర్రెలు దాహంతో సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలోకి



వెళ్లాయి. అక్కడ యూరియా కలిపి ఉన్న నీటిని తాగడంతో అస్వస్థతకు గురయ్యాయి. ఆ నీరు తాగిన కాసేపటికే గొర్రెలు ఒక్కొక్కటిగా కుప్పకూలిపోయాయి. తన కళ్ల ముందే 20 గొర్రెలు చనిపోయాయని కాపరి ఓబుళపతి ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల తనకు సుమారు రూ.2.10 లక్షల నష్టం వాటిల్లిందని వాపోయారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి తనకు వెంటనే పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.
సమాచారం అందుకున్న పశుసంవర్ధక శాఖ ఏడీ కిరణ్‌కుమార్‌రెడ్డి, సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతిచెందిన గొర్రెలను పరిశీలించి, మిగిలిన గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు.

## భర్త మృతిని తట్టుకోలేక ఒకరు.. వరకట్న వేధింపులతో మరొకరు...

# చిన్నారులతో తల్లుల బలవన్మరణం

**వరంగల్ మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణలో రెండు వేర్వేరు చోట్ల జరిగిన హృదయ విదారక ఘటనలు తీవ్ర కలకలం రేపాయి. సంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో చోటుచేసుకున్న ఈ విషాదాల్లో ముగ్గురు చిన్నారులతో సహా ఇద్దరు తల్లులు ప్రాణాలు కోల్పోయారు. ఒకచోట భర్త మరణంతో కుంగిపోయిన మహిళ తన ఇద్దరు పిల్లలను చంపి ఆత్మహత్య చేసుకోగా, మరోచోట వరకట్న వేధింపులు భరించలేక ఓ మహిళ తన కుమారుడితో కలిసి కాలువలో దూకింది.

**భర్త మరణంతో మనస్తాపం**
సంగారెడ్డి జిల్లా కంది మండలం జుల్‌కల్‌లో జరిగిన ఘటన స్థానికులను కంటతడి పెట్టించింది. గ్రామానికి చెందిన మమతకు ఎనిమిదేళ్ల క్రితం ప్రవీణ్‌తో వివాహం జరిగింది. వీరికి కుమారుడు మణికంఠ (5), కూతురు ప్రణయశ్రీ ఉన్నారు. గత జనవరిలో




ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మమత తీవ్ర మనోవేదనకు గురైంది. భర్త లేని లోకంలో పిల్లలను పోషించలేనన్న ఆవేదనతో శనివారం ఆమె తన ఇద్దరు పిల్లలను గొంతు నులిమి హత్య చేసింది. అనంతరం ఇంట్లోని దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**వరకట్న వేధింపులు భరించలేక**
వరంగల్ జిల్లాలో మరో విషాదం చోటుచేసుకుంది. కానిస్టేబుల్ హరీశ్ భార్య కల్యాణి, తన మూడేళ్ల కుమారుడు శ్రేయాన్ష్‌తో కలిసి ఎస్సారెస్పీ కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. కొంతకాలంగా భర్త, అత్తింటి వారి నుంచి వరకట్న వేధింపులు ఎదుర్కొంటున్న ఆమె, మనస్తాపంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. శనివారం పుట్టింటికి వచ్చిన ఆమె, కుమారుడితో బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ప్రవాహం ఉద్ధృతంగా ఉండటంతో గల్లంతైన తల్లీకొడుకుల ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ రెండు ఘటనలు ఆయా ప్రాంతాల్లో తీవ్ర విషాదాన్ని నింపాయి.

## ఈ ఎమోషనల్ డైలాగుల వల్ల అమరావతి రైతులకు న్యాయం జరగదు: విజయసాయిరెడ్డి

**అమరావతి మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):**
రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి ఏపీలోని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు గతంలో ఇస్తామన్న నివాస, వాణిజ్య ప్లాట్లతో పాటు, 2013 భూసేకరణ చట్టం ప్రకారం అదనంగా నష్టపరిహారం కూడా చెల్లించాలని కోరారు. ఈ మేరకు ట్వీట్ చేశారు."ఒక రైతుగా అడుగుతున్నా. నా అమరావతి రైతు సోదరుల కోసం అధికారపార్టీని అడుగుతున్నా. 2015లో ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇచ్చిన రైతుల్లో ఎవరైనా వారికి కేటాయించిన ప్లాట్‌లో ఇల్లు కట్టుకోగలిగారా? వారిలో ఏ ఒక్క రైతు అయినా వారికి ఇచ్చిన కమర్షియల్ స్థలంలో ఒక షాపింగ్ కాంప్లెక్స్ కట్టగలిగారా? ఈ 11 ఏళ్ళ కాలంలో వారికి కేవలం ఏడాదికి ఇంత అని నామమాత్రంగా డబ్బు ఇవ్వటం వల్ల కలిగిన లాభం ఏమిటి?
రైతుల త్యాగాలు వెల కట్టలేనివి అని నిన్న శాసన సభలో పలువురు సభ్యులు చెప్పారు. ఈ ఎమోషనల్ డైలాగుల వల్ల రైతులకు న్యాయం జరగదు. భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటికి అయినా ఇంతకు ముందు మీరు ఇస్తాం అన్న ఇళ్ల స్థలం, కమర్షియల్ స్థలం మాత్రమే కాకుండా, అదనంగా ఫెయిర్ కాంపిన్సేషన్ చట్టం 2013 ప్రకారం నష్ట పరిహారం ఇవ్వండి. అసైన్డ్ భూముల విషయంలో ఒరిజినల్ హక్కుదారులకే నష్ట పరిహారం ఇవ్వండి.



అలాగే మరో విషయాన్ని కూడా అడుగుతున్నా, నిరుపేదలకు గత ప్రభుత్వం కేటాయించిన 50 వేల ఇళ్ల పట్టాలను మీరెందుకు రద్దు చేశారు? ఆ ప్లాట్లను ఆ నిరుపేదలకే తిరిగి ఇవ్వండి. ఒక వైపు లక్షల కోట్లతో రాజధాని కడతాం అంటున్నారు. మీరు కట్టండి కానీ, ఆ భూములు ఇచ్చిన రైతులకే న్యాయం చేయనట్టయితే, ఆ నిర్మించే భారీ భవనాల పునాదులు ఎవరి భూముల్లో నిర్మిస్తున్నారో వారికే సంతృప్తి, సంతోషం కలిగించనట్టయితే ఏమిటి ప్రయోజనం? అలా నిర్మించే రాజధాని వల్ల ఏ ధనికులకి, బూర్జువాలకి లాభం కలుగుతుందో ప్రజలు కూడా ఆలోచన చేస్తారని మీరు కూడా గమనించండి" అంటూ విజయసాయిరెడ్డి తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

**అవుకు మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్)**
అవుకు గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. నిన్న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో నపరాతి కూలీగా పని చేస్తున్న లింగందిన్నె బాలాజీ (38) అనే వ్యక్తి, నపరాతి లోడును దింపుతున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు.



అక్కడే ఉన్న తోటి కార్మికులు వెంటనే ఆయనను సమీప స్థానిక ఆసుపత్రికి తరలించగా, అప్పటికే బాలాజీ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటు కారణంగానే ఈ మరణం సంభవించినట్లు సమాచారం. మృతుడు బాలాజీకి భార్య వెంకటేశ్వరమ్మతో పాటు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుమారుడు బద్రీనాథ్ (7 సంవత్సరాలు), కూతురు ధనుశ్రీ (4 సంవత్సరాలు) కుటుంబాన్ని పోషించేందుకు బాలాజీ ప్రతిరోజూ నపరాతి కూలీగా పని చేసేవాడు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి విషాదాన్ని జిర్ణించుకోలేని కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు దుఃఖసంద్రంలో మునిగిపోయారు

## ఒంటిమిట్టకు 85 వేల లడ్డూలు పంపిన టీటీడీ

కడప జిల్లాలోని ఒంటిమిట్టలో ఏప్రిల్ 1న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను టీటీడీ తరలించింది. కల్యాణానికి హాజరయ్యే భక్తులకు పంపిణీ చేసేందుకు మొత్తం 85 వేల లడ్డూలను ఆదివారం ప్రత్యేకంగా ప్యాక్ చేసి ఒంటిమిట్టకు పంపించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో సుమారు 300 మంది శ్రీవారి



సేవకులు పాల్గొన్నారు. తిరుమల ఎస్టేట్స్ ఆఫీసర్, డిప్యూటీ ఈఓ (పరకామణి) వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ ప్యాకింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. దాదాపు 200 మందికి పైగా మహిళా సేవకులు, 100 మంది పురుష సేవకులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ సేవలో పాల్గొన్నారు. అనంతరం ఈ లడ్డూలను ప్రత్యేక వాహనాల్లో ఒంటిమిట్టకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్టేట్స్ ఆఫీసర్ మాట్లాడుతూ.. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ రవిచంద్ర, అదనపు ఈఓ సీహెచ్ వెంకయ్య చౌదరిల ఆదేశాల మేరకు కేవలం ఐదు గంటల్లోనే 85 వేల లడ్డూలను ప్యాక్ చేసి, ఒంటిమిట్టకు సకాలంలో చేరేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ శ్రీవారి సేవాసదన్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## గల్ఫ్ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన రెండు భారత నౌకలు

**మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):**
గల్ఫ్ ప్రాంతం నుంచి రెండు భారీ ఎల్పీజీ క్యారియర్లు సురక్షితంగా భారత్ తీరం వైపు ప్రయాణిస్తున్నాయి. బీడబ్ల్యూ టీవైఆర్, బీడబ్ల్యూ ఈఎల్ఎమ్ అనే ఈ నౌకల్లో సుమారు 94,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది. ఈ మేరకు ఆదివారం కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, బీడబ్ల్యూ టీవైఆర్ నౌక మార్చి 31న



ముంబైకి, బీడబ్ల్యూ ఈఎల్ఎమ్ నౌక ఏప్రిల్ 1న న్యూ మంగళూరుకు చేరుకోనున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారత నౌకలు, నావికుల భద్రతకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, గత 24 గంటల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం పశ్చిమ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 18 భారత నౌకలు, 485 మంది భారత నావికులు ఉన్నట్లు తెలిపింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీ షిప్పింగ్), నౌకల యజమానులు, భారత రాయబార కార్యాలయాలతో కలిసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఇందుకోసం ఏర్పాటు చేసిన డీజీ షిప్పింగ్ కంట్రోల్ రూమ్ 24ఐ7 పనిచేస్తోందని, ఇప్పటివరకు 942 మంది నావికులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయపడిందని పేర్కొంది. గత 24 గంటల్లో నలుగురు నావికులను తరలించిన్నట్టు తెలిపింది.
భారత్‌లోని అన్ని ఓడరేవుల్లో కార్యకలాపాలు సాధారణంగానే కొనసాగుతున్నాయని, ఎక్కడా రద్దీ లేదని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. విదేశాంగ శాఖ, ఇతర సముద్రయాన భాగస్వాములతో కలిసి నావికుల సంక్షేమం, నిరంతరాయ సముద్ర కార్యకలాపాల కోసం కృషి చేస్తున్నట్లు తెలిపింది. గల్ఫ్, పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సహాయం కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, 24ఐ7 హెల్ప్‌లైన్‌లు పనిచేస్తున్నాయని విదేశాంగ శాఖ వివరించింది.

## ఆకివీడు రామాలయ పునర్నిర్మాణంపై రఘురామ కీలక ప్రకటన

**మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):**
ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కీలక ప్రకటన చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పెదపేటలోని పురాతన రామాలయాన్ని పునర్నిర్మించనున్నట్లు తెలిపారు. ఇటీవల శ్రీరామనవమి రోజున తనపై దాడికి యత్నం జరిగిన ప్రదేశంలోనే ఈ ఆలయాన్ని



అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్నట్లు వెల్లడించడం ప్రాధాన్యం సంతరించుకుంది.
ఈ మేరకు ఆయన ఆదివారం నాడు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ప్రముఖ హిందూ సంస్థల ఆధ్వర్యంలో, సుప్రసిద్ధ స్థపతి (శిల్పకళా నిపుణుడు) డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి గారి నేతృత్వంలో ఈ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. శిల్పకళ, వాస్తు, ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా పూర్తిగా కృష్ణ శిలతో ఆలయాన్ని నిర్మిస్తామని, కనీసం 8 శతాబ్దాల పాటు చెక్కుచెదరని విధంగా ఈ నిర్మాణం ఉంటుందని రఘురామ వివరించారు. త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఇదే ఆలయం వద్ద

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# జనాభా లెక్కలతో అభివృద్ధి ప్రణాళికలకు బలం

**డిజిటల్ విధానంలో జనగణనడ సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు శ్రీకారం**

**2027 సెన్సస్‌కు సన్నద్ధం- నంద్యాలలో శిక్షణ కార్యక్రమం ముగింపు -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**



**నంద్యాల, బ్యూరో మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):** జనాభా గణన (సెన్సస్) దేశాభివృద్ధికి కీలకమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని అయ్యలూరు మెట్టలో ఉన్న ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జనగణన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి, కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి జనాభా గణన ఎంతో అవసరమని తెలిపారు. జిల్లాలో సుమారు 6 లక్షల కుటుంబాలు, 20 లక్షల జనాభా ఉన్నట్లు అంచనా ఉందని చెప్పారు. జనగణనలో వయస్సు ఆధారంగా జనాభా విభజన, యువత సంఖ్య వంటి ముఖ్యమైన వివరాలు సేకరించబడతాయని వివరించారు. ఈ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్‌గా, జాయింట్ కలెక్టర్ అడిషనల్ సెన్సస్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారని, తహసీల్దార్లు మరియు మున్సిపల్ కమిషనర్లు ఛార్జ్ ఆఫీసర్లుగా పనిచేస్తారని తెలిపారు. శిక్షకులను వారి అనుభవం, బోధనా నైపుణ్యాలు మరియు గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని జాగ్రత్తగా ఎంపిక చేసినట్లు చెప్పారు. 2027 జనగణన ప్రక్రియ 2025 ఫిబ్రవరి నుండి దేశవ్యాప్తంగా ప్రారంభమై 15 నుండి 20 రోజుల పాటు కొనసాగనుందని తెలిపారు. ముందుగా హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ నిర్వహించి, ప్రతి గృహానికి ప్రత్యేక సెన్సస్ హౌస్ నెంబర్లు కేటాయిస్తారని చెప్పారు. జనగణన కోసం మొత్తం ప్రాంతాన్ని బ్లాకులుగా విభజిస్తారని, ప్రతి బ్లాక్‌లో సుమారు 200 ఇళ్లు, 700 నుంచి 800 మంది జనాభా ఉండేలా ప్రణాళిక రూపొందిస్తారని వివరించారు. భౌగోళిక పరిస్థితుల ఆధారంగా ఈ పరిమాణంలో మార్పులు ఉండవచ్చని, ముఖ్యంగా చెంచు గూడెంల వంటి ప్రాంతాల్లో ఇళ్ల మధ్య దూరం ఎక్కువగా ఉన్నప్పటికీ ఒకే బ్లాక్‌గా పరిగణించాల్సి వస్తుందని చెప్పారు. హౌస్ లిస్టింగ్ అనంతరం ఎన్యుమరేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈసారి మొదటిసారిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ప్రజలు ఆన్‌లైన్ ద్వారా ఎక్కడి నుండైనా తమ గృహ వివరాలను జియో ట్యాగ్ చేసి నమోదు చేయవచ్చని, అనంతరం ఫీల్డ్ అధికారులు వాటిని ధృవీకరిస్తారని వివరించారు. ఇప్పటి వరకు పేపర్ ఆధారిత విధానంలో నిర్వహించిన జనగణనను ఇకపై పూర్తిగా డిజిటల్ విధానంలో సాఫ్ట్‌వేర్ మరియు మొబైల్ యాప్‌ల ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 78 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో, 22 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని చెప్పారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తిలో (జిడిపి)వ్యవసాయ మరియు అనుబంధ రంగాల వాటా 42 శాతం, సేవారంగం 39 శాతం, పారిశ్రామిక రంగం 19 శాతం ఉందని వివరించారు. జనగణన ప్రక్రియలో మానవ వనరుల పాత్ర అత్యంత కీలకమని, గణన నిర్వహించే సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించడం అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, మాస్టర్ ట్రైనర్లు విష్ణు, మాధురి, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# భార్యతో గొడవ..

## అడ్డొచ్చిన అత్తను చంపిన అల్లుడు

### కడమల కాల్వలో దారుణం



**బండి ఆత్మకూరు మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలంలోని కడమల కాల్వ గ్రామంలో దారుణం జరిగింది.అర్ధరాత్రి వేల మద్యం మత్తులో అల్లుడు అత్తను కత్తితో పొడిచి చంపిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సునీల్ ఎస్తేరు భార్యాభర్తలు. వీళ్లు గత నాలుగు సంవత్సరాలు క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అయితే సునీలు పెయింటర్ గా పనిచేస్తూ జీవనం సాగించేవారు. కానీ సునీల్ మద్యానికి బానిస అయ్యాడు. ప్రతిరోజు తాగి రావడం భార్యతో తరచూ గొడవ పడుతుండేవారు. అలాగే శనివారం అర్ధరాత్రి వేళ సునీలు భార్యతో గొడవ పడి ఆమెను హత్య చేసేందుకు పిడిబాకు తీసుకొని వెంటాడాడని ఎస్ఐ తెలిపారు. దీంతో భయభ్రాంతులకు గురైన ఆయన భార్య ఎస్తేరు పిల్లలతో సహా రాత్రి వేళలో అదే గ్రామంలోని తన తల్లి కళావతి ఇంటికి వెళ్ళింది. ఈ క్రమంలో ఆమె తల్లి కళావతి తరచూ భార్యతో ఎందుకు గొడవ పడుతున్నావని ప్రశ్నించడంతో ఆవేశంతో ఊగిపోయిన అల్లుడు అతని వద్దనున్న పిడిబాకితో అతను విచక్షణారహితంగా పొడిచాడు. దీంతో ఆమె తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. దాడిని అడ్డుకోనికి వెళ్లిన ఆమె కొడుకు అంబేద్కర్, ఇంటి పక్కన వ్యక్తి పూల రాజులను నిందితుడు కత్తితో బెదిరించాడు. అయినప్పటికీ పూలరాజు దాడిని అడ్డుకోబోవడంతో అతని కత్తితో పొడిచాడని ఎస్సై వివరించారు. పూలరాజుకు రక్తపు గాయాలైనట్లు తెలిపారు. ఈ క్రమంలో అపస్మారక స్థితిలో ఉన్న కళావతి, పూల రాజును కుటుంబ సభ్యులు హుటాహుటిన నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలోపే కళావతి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం పూలరాజు హాస్పటల్లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. మృతిరాలి కుమారుడు అంబేద్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# నంద్యాల ఐఎంఏ, కర్నూలు కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య సదస్సు

**- సదస్సులో ప్రసంగించిన కర్నూలు కిమ్స్ కడల్స్ తల్లి,చిన్నపిల్లల ఆసుపత్రి వైద్యులు**

**-చిన్నపిల్లల వైద్యంలో వివిధ అంశాలపై ప్రసంగించిన చిన్నపిల్లల శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సాయి ప్రసూన, చిన్నపిల్లల క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ రవికిరణ్, నవజాత శిశువుల వైద్య నిపుణులు డాక్టర్ అబ్దుల్ నవీద్**

**నంద్యాల మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్) :** భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, కర్నూలు కిమ్స్ ఆసుపత్రి కడల్స్ తల్లి,చిన్నపిల్లల వైద్య విభాగం సహకారంతో స్థానిక ప్రైవేట్ హోటల్ సమావేశ భవనంలో వైద్య సదస్సు నిర్వహించారు.



డాక్టర్ సాయి ప్రసూన కు జ్ఞాపిక అందిస్తున్న డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ శ్రీనివాసరావు.

నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,జాతీయ ఐ.ఎం.ఎ. కేంద్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ సదస్సు ప్రారంభించారు. కర్నూలు కిమ్స్ ఆసుపత్రి చిన్నపిల్లల శస్త్ర చికిత్స వైద్యనిపుణులు డాక్టర్ సాయి ప్రసూన చిన్నపిల్లలలో మూత్ర వ్యవస్థ శస్త్ర చికిత్సలు, చిన్నపిల్లల అత్యవసర చికిత్సలో నూతన విధానాలపై డాక్టర్ రవి కిరణ్ , నవజాత శిశువుల వైద్య చికిత్సలో ఆధునిక విధానాలపై డాక్టర్ అబ్దుల్ నవీద్ లు మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా ప్రసంగించారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం మెరుగుపరుచుకుంటూ, కొత్తగా ఆవిష్కరించిన ఆధునిక వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వక్తలను ఐఎంఏ నంద్యాల తరపున జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు,డాక్టర్ మహమ్మద్ రఫీ లతోపాటు ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,నంద్యాల ఐ.ఎం.ఎ మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, కిమ్స్ ఆసుపత్రి పరిపాలన సిబ్బంది నందయ్య,ఫయాజ్ అహ్మద్,అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

# విజయవంతంగా 66వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం..

**మెడికల్ క్యాంప్ ప్రారంభించిన విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి**





**నంద్యాల మార్చి 29( రిపబ్లిక్ న్యూస్) :** పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి పేర్కొన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 66వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తన తండ్రి పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి పదెకరాల పొలంలో పెద్దిరెడ్డి ట్రస్ట్ తరపున ప్రజా వైద్యశాలను నిర్మించి అక్కడ పేదలకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన తండ్రి లక్ష్యమని చెప్పారు. పేద ప్రజలకు డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమనీ అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు. 66వ మెగా వైద్య శిబిరంలో 1000 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్ షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి, ముక్కు, గొంతుకు సంబందించిన జబ్బులకు, దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.

# నంద్యాల పురవీధుల్లో కదం తొక్కిన కాషాయ దళం

**- సమాచారం పంచిన సార్వజనికోత్సవం.**



**నంద్యాల మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జిల్లా పథ సంచలన కార్యక్రమం నంద్యాల ప్రజలు, అభిమానుల ఆహ్వానం, ఆనందోత్సాహాల పుష్ప వృష్టి మధ్య కాషాయ ధ్వజం ఘోష్ వాయిద్యాల లయబద్ధ సంగీతం తో గర్వంగా కదలుచుండగా వైభవంగా జరిగింది. జిల్లా సంఘ్ చాలక్ చిలుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన వేదిక నలంకరిఃచిన ప్రధాన వక్త ప్రాంత కుటుంబ ప్రభోదన్ ప్రముఖ్ పుట్టా శేషు మాట్లాడతూ వేష భూషణాలతో ఎవరూ భారతీయుడు (హైందవులు) కాలేరు. భారత మాతను పూజించే వారే, గౌరవించే వారే భారతీయులు. మన దేశంలో ఉన్న ఇతర మతాలలోని వారు ఆయా దేశాలనుండి వచ్చిన వారు కాదు, వారి పూర్వీకులు మన మతం నుండి మారిన వారే. ఈరోజు చాలా మంది మన సంఘ్ వైపు చూస్తున్నారు. పరిశీలిస్తున్నారు, ఆహ్వానిస్తున్నారు. కొంతమంది స్వార్థపరులు మాత్రమే తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కొరకు విదేశాల మద్దత్తుతో దేశ ద్రోహాలను పెంచి పోషిస్తున్నారు. వారి కుట్రలను నిర్వీర్యం చేయటానికి శాఖా కార్యక్రమాలను విస్తరించేందుకు మనమంతా సమయ మిచ్చి పనిచేయాలి.

సంఘ్ సనాతన ధర్మ పునరుజ్జీవనం కొరకు మాత్రమే ప్రారంభించ బడింది. ఏ మతానికీ వ్యతిరేకం కాదు, ఏ మతానికీ స్వంతం కాదు. దేశ వ్యతిరేకుల కు మాత్రమే వ్యతిరేకం. అందరినీ కలుపుకుని భారతమాత పరం వైభవ స్థానానికి ప్రస్థానం చేద్దాం. విశ్వ గురువైన అఖండ భారతమాత కలసాకరం చేసు కుందాం.

# జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం

**- ప్రారంభించిన నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**

**. జిల్లా జట్టుకు ఎంపికైన వారు జూన్ నెలలో గుడివాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు: జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి**

**- చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో,ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ గౌరవ చైర్మన్ రాజేష్ సౌజన్యంతో ఆదివారం స్థానిక ఈపూరి శేషయ్య శెట్టి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జింకా ఆడిటోరియంలో 15 సంవత్సరాలలోపు బాల బాలికలకు వేరువేరుగా జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవం కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ రిబ్బన్ కత్తిరించి టోర్నమెంట్ ను లాంచనంగా ప్రారంభించారు.




ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని,దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లలలో మేధో వికాసం జరుగుతుందన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, కళలలో పాల్గొనడం వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు.విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే క్రమశిక్షణ కూడా అలవడుతుందని అన్నారు. గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం అలబడుతుందని , తద్వారా చిన్న విషయాలకు కృంగి పోకుండా ఉండడానికి క్రీడలు తోడ్పడతాయని అన్నారు. క్రీడలలో క్రమం తప్పని నిరంతర సాధన విజయానికి సోపానం అన్నారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈరోజు జరిగే పోటీలలో విజేతలుగా నిలిచిన వారు జూన్ నెలలో గుడివాడలో జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ల తేదీలను ప్రకటించిందని, తదనుగుణంగా జిల్లా జట్టు ఎంపిక టోర్నమెంట్లు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, నంద్యాల లయన్స్ క్లబ్ కోశాధికారి అమిదేల జనార్ధన్, టోర్నమెంట్ కోఆర్డినేటర్ వెంకటరావు, టోర్నమెంట్ ఆర్బిటర్ సుజాత,150 మంది క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com